Cell: 93953 85229
86887 83383
Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
hmda GHMC RERA
TC TAGARAM CONSTRUCTIONS DREAM TO REALITY
GSTIN : 36AALCT0108J1ZD
CIN :U68200TS2024PTC185715
TAGARAM
CONSTRUCTIONS PRIVATE LIMITED

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 156 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | సోమవారం 11 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## ఆయన దయతోనే సీఎం అయ్యాను

# అవి పూర్తి చేయకపోతే నన్ను క్షమించరు.

- సొంత జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- మహబూబ్ నగర్ జిల్లాలోని కురుమూర్తి స్వామి ఆలయ సందర్శన
- స్వామివారికి ప్రత్యేక పూజలు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**శాసనసభ / హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. చిన్న చింతకుంట మండలం అమ్మాపురంలోని కురుమూర్తి స్వామి ఆలయాన్ని సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన పర్యటనలో భాగంగా రేవంత్ రెడ్డి కురుమూర్తి స్వామి ఆలయ ఘాట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ పనుల వ్యయం రూ.110 కోట్లు.ఇక సొంత జిల్లాకు వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. పాలమూరుకు గతంలో అన్యాయం జరిగిందని అన్నారు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు పర్యాయాలు సీఎం అయ్యారని, కానీ కేసీఆర్ హయాంలో పాలమూరుకు పరిశ్రమలు రాలేదు, ప్రాజెక్టులూ రాలేదని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం అని, పాలమూరును సర్వతోముఖాభివృద్ధి చేస్తామని చెప్పారు. పాలమూరు బిడ్డనై ఉండి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు తనను క్షమించరని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు రుణం తీర్చుకుంటానని... మక్తల్, నారాయణపేట్, కొడంగల్ కు కృష్ణా జలాలు తీసుకువస్తామని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధిపై ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా చేస్తామని తెలిపారు. గ్రామగ్రామాలకు, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత నాది అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీటీ రోడ్ల నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని అన్నారు.

## "ఏక్ రహేంగే తో సేఫ్ రహేంగే"..
### జారండ్‌లో నినదించిన మోడీ..



**ఢిల్లీ / శాసనసభ :** రాజకీయాల్లో లబ్ధి పొందేందుకు ఒక కులాన్ని మరో కులంపైకి కాంగ్రెస్ ఉసిగొల్పుతోందని ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓబీసీలను విభజించాలని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు భావిస్తున్నాయని ఆయన అన్నారు.జారండ్‌లోని బొకారోలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగించారు. "ఏక్ రహేంగే తో సేఫ్ రహేంగే" అనే నినాదాన్ని ఉపయోగించారు. "మనమంతా ఒకటిగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం" అని నినదించారు.

మిగతా »»2లో

## అమరావతికి రుణం పై
# కీలక ఉత్తర్వులు..!!


2

**అమరావతి / శాసనసభ :** ఏపీ రాజధాని అమరావతి పై కీలక అప్డేట్ వచ్చింది. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు నుంచి రూ 15 వేల కోట్ల రుణం మంజూరైంది. ఈ నిధుల వినియోగం పైన ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.సీఆర్డీఏకు ఈ మేరకు అధికారం కల్పిస్తూ విధి విధానాలు ఖరారు చేసింది. అమరావతి అభివృద్ధి ప్రణాళిక అమలుచేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. **ప్రపంచ బ్యాంకు రుణం :** అమరావతి కోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సంయుక్తంగా 15 వేల కోట్ల రుణం సీఆర్డీఏకు అందనుంది. ఈ నిధుల వినియోగం పై ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## బోనస్ ఇచ్చి ధాన్యం కొంటున్నట్టు
### రేవంత్ రెడ్డి
### మహారాష్ట్రలో గప్పాలు
# కొట్టాడు



- ఎన్నికల హామీలను రేవంత్ రెడ్డి అమలు చేయడంలేదన్న హరీశ్ రావు
- రైతులు రోడ్డు ఎక్కకుండా చూడాలన్న బీఆర్ఎస్ సీనియర్ నేత
- రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్

**శాసనసభ/హైదరాబాద్ :** తెలంగాణలో హామీలను అటకెక్కించిన రేవంత్ రెడ్డి మహారాష్ట్ర వెళ్లి అబద్ధాలు చెబుతున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణలో వరి మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొంటున్నట్టు రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో గప్పాలు కొట్టాడని వెల్లడించారు. "రైతుల నుంచి ధాన్యం సకాలంలో కొనుగోలు చేయడం, మద్దతు ధరకు రూ.500 బోనస్ ఇవ్వడం అంటే... మభ్యపెట్టి అబద్ధాలు చెప్పి, తిమ్మిని బమ్మిని చేసి అధికారంలోకి రావడం కాదు రేవంత్ రెడ్డి గారూ! పౌరసరఫరాల శాఖ మంత్రి సొంత జిల్లా మిర్యాలగూడలో నడిరోడ్డెక్కి ఆందోళన చేస్తున్న రైతన్న దీనస్థితిని పట్టించుకోండి ముఖ్యమంత్రి గారూ...!రైతులు రోడ్డు ఎక్కకుండా, ఇచ్చిన మాట ప్రకారం మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలి" అంటూ హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## ఒకే గ్రామంలోని 40 మంది
# వర్జిన్ అమ్మాయిలను..
## గర్భిణులుగా ప్రకటిస్తూ మెసేజ్..


2

## సర్వే వల్ల సంక్షేమ పథకాలకు
# ఇబ్బందులు
## ఉండవు


2

# కులగణన అందుకే : ప్రజలకు
## అనుమానాలున్నాయన్న కేటీఆర్

- బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని....
- చేతి గుర్తుకు ఓటేసిన పాపానికి చేతివృత్తిదారుల గొంతుకోశారని....
- కొత్త పథకాలు దేవుడెరుగు. ఉన్న పథకాలకే పాతరేశారని...
- ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ
- బీసీలకు 42 శాతం హామీలు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

మిగతా »»2లో



## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు మేనిఫెస్టో
## ప్రకటించిన మహా
# వికాస్ అఘాడి




వివరాలు »»2లో

## మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ మేనిఫెస్టో
## విడుదల చేసిన
# అమిత్ షా




వివరాలు »»2లో

# విద్యా రంగాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుంది



శాసనసభ / హైదరాబాద్ : జగిత్యాల జిల్లా నుంచి మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ పార్టీని, ముఖ్యంగా గత ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు. 10 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యారంగం పట్ల సరైన దృష్టి ఇవ్వలేదని, విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైపోయిందని ఆమె పేర్కొన్నారు.ఆమె మాట్లాడుతూ.. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం విద్యారంగాన్ని గాడిలో పెట్టేందుకు, విద్యా రంగాన్ని పునరుద్ధరించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. "మనిషిని బహిర్గతంగానూ, అంతర్గతంగానూ వికసింపచేసే విద్య మాత్రమే నిజమైన విద్య" అని స్పష్టం చేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా, మౌలానా ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన ముఖ్యమైన పరిశోధనలు, ఉద్యమాలు ప్రజలకు అందించారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసే దిశగా, "విద్యా కమిషన్"ను ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతికి పెద్ద ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కమిషన్ ప్రపంచ నిబద్ధతలతో పోటీ చేయగలిగే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు మంత్రి కొండా సురేఖ. త్వరలోనే నూతన క్రీడా పాలసీ రూపుదిద్దుకోనున్నది, ఇది విద్యార్థులను "ఆల్ రౌండర్లుగా" తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంది. ఆత్మన్యూనత నుంచి, చదువు బానిసత్వం నుంచి విద్యార్థులను విముక్తి చేయడం, విద్యార్థుల నిజమైన స్వేచ్ఛను ప్రసాదించడం, వారి జీవిత పరమార్థాన్ని వెలికితీయడం అనేది ఈ పాలసీకి ప్రధాన లక్ష్యం అని మంత్రి తెలిపారు. ఆమె యువతకు సైతం ఒక సందేశం ఇచ్చారు. "ఒక వ్యక్తి జ్ఞానాన్ని ఆర్జించినపుడు ఆ వ్యక్తి, ఆ సమాజం ఉన్నత శిఖరాలకు చేరగలుగుతుందని" అన్నారు. జ్ఞానాన్ని ఇతరులకు బోధించడం ద్వారా సమాజంలో తమ పాత్రను పోషించాలని యువతను ప్రేరేపించారు.

# సిరిసిల్లలో ఆత్మహత్య చేసుకున్న చేనేత దంపతుల కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.



శాసనసభ / హైదరాబాద్: సిరిసిల్లలో ఆత్మహత్య చేసుకున్న చేనేత దంపతుల కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు పరామర్శించారు. ఈ దంపతుల ముగ్గురు పిల్లల పరిస్థితి పట్ల కేటీఆర్ చలించిపోయారు.ఆ ముగ్గురు పిల్లలు ఎంతవరకు చదువుకుంటే అంతవరకు తన పిల్లల మాదిరిగానే చదివిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, ఆ పిల్లల పేరిట రూ.2 లక్షల చొప్పున ఫిక్స్ డ్ డిపాజిట్ చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ధ్వజమెత్తారు. బతుకమ్మ చీరల కాంట్రాక్టు రద్దు చేయడం వల్లే సిరిసిల్ల ప్రాంతంలో నేతన్నల ఆత్మహత్యలు పెరిగాయని వ్యాఖ్యానించారు. సిగ్గు, లజ్జ ఉంటే చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# క్రోని క్యాపిటల్స్ నుంచి జారండ్ ను రక్షించండి

శాసనసభ / హైదరాబాద్: అదానీ, అంబానీ వంటి కొద్దిమంది క్రోనీ క్యాపిటలిస్ట్ నుంచి జారండ్ కు విముక్తి కల్పించండి. ఇండియా కూటమి అభ్యర్థులను తాజా ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఏఐసీసీ సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపెయినర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం జారండ్ రాష్ట్రం రాంఘర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ మీటింగ్ లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. చిత్తార్పూర్ సీ,డీ బ్లాక్ రాజరప్ప బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఝూరండ్ ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడారు . డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఝూరండ్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఏఐసీసీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు .మల్లిఖార్జున ఖర్గే నాయకత్వం లో రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా చేసిన జోడో యాత్ర తో దేశం లో ప్రజాస్వామిక శక్తులను ఏకం చేశారని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ రెండు సందేశాలు ఈ దేశానికి ఇచ్చారని వివరించారు. అదాని, అంబానీ వంటి క్రోనీ క్యాపిటల్ లిస్ట్ ఈ దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పోరాటం చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే ఝూరండ్ వనరులు రక్షించబడతాయని అన్నారు. ఈ దేశ సంపద జనాభా నిష్పత్తికి అనుగుణంగా పంపిణీ జరగాలి అంటే రాజ్యాంగాన్ని రక్షించుకొని ముందుకు పోవాలి అందుకు ఇండియా కూటమి అభ్యర్థుల ను గెలిపించడమే మన ముందు ఉన్న లక్ష్యం అని తెలిపారు.

# ఒకే గ్రామంలోని 40 మంది వర్జిన్ అమ్మాయిలను.. గర్భిణులుగా ప్రకటిస్తూ మెసేజ్..

వారణాసిలోని మల్హియా గ్రామంలో ఓ షాకింగ్ కేసు వెలుగు చూసింది. ఇక్కడ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 40 మంది కన్య యువతులను గర్భవతిగా ప్రకటించింది.మీరు పోషకాహార ట్రాకర్‌లో విజయవంతంగా నమోదు చేసుకున్నారని, తల్లిపాల సలహాలు, పెరుగుదల కొలత, ఆరోగ్య రిఫరల్ సేవలు వంటి వివిధ సేవలను పొందవచ్చని మంత్రిత్వ శాఖ నుంచి సందేశం రావడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది.మొబైల్‌కు వచ్చిన మెసేజ్‌లో పోషకాహార సేవ గురించి కూడా ప్రస్తావించబడింది. ఈ మెసేజ్ చూసిన అమ్మాయిలు, వారి కుటుంబాల్లో కలకలం రేగింది. గ్రామపెద్దల ద్వారా ముఖ్య అభివృద్ధి అధికారి (సీడీఓ)కి ఫిర్యాదు చేశారు. అనంతరం ఈ వ్యవహారంపై విచారణ ప్రారంభించారు. ఈ విషయమై మొత్తం విచారించగా.. అంగన్‌వాడీ కార్యకర్త తప్పిదం వల్ల దాదాపు 40 మంది బాలికలకు ఈ మెసేజ్ వచ్చినట్లు తేలింది. ఈ సేవలు మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లల కోసం అందిస్తారు. అయితే.. ఓటర్ కార్డుకు దరఖాస్తు చేసుకున్న యువతుల పేర్లను అంగన్‌వాడీ కార్యకర్త పుష్టహార్‌లో నమోదు చేసింది. ఫలితంగా వీరికి తాము గర్భవతి అనే సందేశం వచ్చింది. ఆ తర్వాత అంగన్‌వాడీ కార్యకర్త చేసిన తప్పును అంగీకరించింది.సందేశంలో"%%" అభినందనలు! మీ చిన్నారి న్యూట్రిషన్ ట్రాకర్‌లో విజయవంతంగా నమోదు చేయబడింది. మీరు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా ఇంటి సందర్శన ద్వారా తల్లిపాల సలహాలు, పెరుగుదల కొలత, ఆరోగ్య సూచన సేవలు మరియు టీకాలు వేయడం వంటి సేవలను పొందవచ్చు. మరింత సమాచారం లేదా సహాయం కోసం 14408కి కాల్ చేయండి.- మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ." అని రాసి ఉంది.

# భావన కాలనీ లో బిజెపి మెంబర్షిప్ డ్రైవ్.. పాల్గొన్న ఈటల రాజేందర్,రామకృష్ణ,భానుక



శాసనసభ / హైదరాబాద్ : దేశ సమగ్రత,అభివృద్ధి, ఆత్మగౌరవం ప్రపంచ చిత్రపటం మీద నిలవాలంటే మోడీ కి మరింత బలం చేకూర్చాలాన్న సంకల్పం దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల వారు భారత దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న తీరును చూసి ఆకర్షితులైన యువకులు ఆరోవ వార్డులో 20 సంవత్సరాలకు పైగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉంటున్నటువంటి వివిధ రాష్ట్రాలకు చెందిన వారు నిర్మల్ జైన్ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షురాలు భానుక నర్మదా మల్లికార్జున్, కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ,మాజీ మంత్రి డాక్టర్ విజయరామరాజు,వంశ తిలక్, హాజరయ్యారు.ఈరోజు బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ లో సుమారు 400 నుంచి 500 వరకు యువకులు ఈ మెంబర్షిప్ ను స్వీకరించారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.గతంలో కంటోన్మెంట్ లో ఎప్పుడూ కూడా బిజెపి పార్టీ గెలవలేదు.ఎమ్మెల్యే ఎలక్షన్స్ లో తిలక్ కి తక్కువ ఓట్లు వచ్చిన అంతిమంగా ఎంపీ ఎన్నికల్లో మాత్రం ఇక్కడ గెలిచింది భారతీయ జనతా పార్టీ కాషాయ జెండా ఎగిరింది.కాబట్టి మీరంతట మీరే గొప్పగా పని చేసి గెలిపించి నందుకు ధన్యవాదాలు.ముఖ్యమంత్రి హోదాని మరిచిపోయి ప్రజల మీద దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారు అలాంటి విషయాల్లో మాలాంటి వారు మీకు అండగా ఉంటాం.అధికారం అమ్మ ఇచ్చింది కాదు,కొనుక్కుంటే దొరికేది కాదు ప్రజల ఆశీర్వాదంతో వాళ్ల ఓట్లకు పుట్టిన పదవి,వాళ్ళు ఇచ్చిన అధికారాన్ని పట్టుకొని వాళ్ల మీద దౌర్జన్యం చేస్తానంటే, చూసి చూసి బండకేసి కొడతారు. కెసిఆర్ ను కొడితే ఏమైపోయారో మీరు చూశారు.వీళ్ళని కొట్టే రోజులు ఎక్కువ దూరం లేదు.నాలుగు సంవత్సరాలు ఉంది ప్రజల కోసం మంచి చేసే ప్రయత్నం ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బాణాల శ్రీనివాస్ రెడ్డి,వార్డు అధ్యక్షులు అజయ్ గౌడ్,సాయి ప్రకాష్, నరేందర్,భావన కాలనీ,అమర జ్యోతి కాలనీ, సోనాలి కాలనీ,పద్మజా కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణలో విధ్వంసం సృష్టించి విజయోత్సవాలా... కేటీఆర్



శాసనసభ / హైదరాబాద్: రాష్ట్రంలో కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలు నిర్వహిస్తారా. ఎనుముల వారి ఏడాది ఏలికలోతెలంగాణ బతుకు చీలికలు, పీలికలైందని,కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించాల్సింది విజయోత్సవాలు కాదని కుంభకోణాల కుంభమేళా అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి పాతరేసిన నేపథ్యంలో జరపాల్సింది విజయోత్సవాలు కాదని ప్రజావంచన వారోత్సవాలని అన్నారు.ఎనుముల వారి ఏడాది పాలనలో చెప్పుకోవడానికి ఏమున్నది గర్వకారణం అంటే,మూసీలో లక్షన్నర కోట్ల మూటల వేట. కొడంగల్ లిఫ్టులో వేల కోట్ల కాసుల వేట. బావమరిదికి అమృత్ టెండర్లు, కొడుకులకు వేలకోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టే ముఖ్యమంత్రి, మంత్రులు జరుపుకోవాల్సింది విజయోత్సవాలు కాదని కరప్షన్ కార్నివాల్ అని కేటీఆర్ అన్నారు.ఏడాది కాలంగా ప్రతిరోజూ పరిపాలనా వైఫల్యాలకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కారని,సకల రంగాల్లో సంక్షోభం తప్ప సంతోషం లేని సందర్భాలకు చిరునామా రేవంత్ పాలన అన్ని,మరి ఏ ముఖం పెట్టుకుని విజయోత్సవాలు నిర్వహిస్తారని ప్రశ్నించారు.

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు మేనిఫెస్టో ప్రకటించిన మహా వికాస్ అఘాడి

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండడంతో కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడి కూటమి మేనిఫెస్టో ప్రకటించింది. ప్రధానంగా 5 హామీలను ప్రకటించింది. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, ఆరోగ్యం, ప్రజా సంక్షేమంపై దృష్టిసారిస్తామని హామీ ఇచ్చింది. రూ.3 లక్షల వరకు రైతు రుణ మాఫీ చేస్తామని కూటమి ప్రకటించింది. రుణాలను చెల్లించిన రైతులకు రూ.50,000 సాయం అందిస్తామని పేర్కొంది. మహాలక్ష్మి యోజన కింద మహిళలకు ప్రతి నెలా రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చింది. లడ్కీ బెహన యోజన కింద ప్రస్తుత ప్రభుత్వం రూ.1,500 ఇస్తుండగా దానిని రెట్టింపు చేస్తామని ప్రకటించింది. డిగ్రీ లేదా డిప్లొమా చదివిన నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి అందిస్తామని పేర్కొంది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని మహా వికాస్ అఘాడి ప్రకటించింది. 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ప్రతి కుటుంబానికి రూ.500లకే ఏడాదికి 6 ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు ఇస్తామని వాగ్దానం చేసింది. బాబా సాహెబ్ అంబేద్కర్ కారిడార్, ఉద్యోగాల కల్పన లక్ష్యంగా నూతన ఇండస్ట్రియల్ పాలసీ, 2.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని పేర్కొంది.మహా వికాస్ అఘాడి కూటమి మేనిఫెస్టోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విడుదల చేశారు. శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ ఎంపీ సుప్రియా సూలే, మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడారు. తమ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కుల గణన చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 50 శాతంగా ఉన్న రిజర్వేషన్ పరిమితిని పెంచుతామని ఖర్గే అన్నారు. కుల గణన ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు కాదని, వివిధ వర్గాలకు మరిన్ని ప్రయోజనాలను అందించడమే లక్ష్యమని అన్నారు. మహారాష్ట్ర అభివృద్ధికి తమ వద్ద ఐదు స్తంభాలు (5 హామీలు) ఉన్నాయని, ఈ హామీలు మహారాష్ట్రలోని కుటుంబాల అభ్యున్నతికి తోడ్పడతాయని మల్లికార్జున ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి దాదాపు రూ.3.5 లక్షల లబ్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఇక రాజస్థాన్‌లో మాదిరిగా రూ.25 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని మహారాష్ట్రలో కూడా అమలు చేస్తామని ఖర్గే హామీ ఇచ్చారు.

# అమరావతికి రుణం పై కీలక ఉత్తర్వులు..!!

అమరావతిలో అత్యున్నత ప్రమాణాలతో మౌలిక వసతులు, హరిత నిర్మాణాలు, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉండేలా కార్యాచరణ చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అమరావతి అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలు అమలు చేయాలని సీఆర్డీఏకు ప్రభుత్వం సూచించింది. రాజధాని ప్రాంతంలో ప్రజా జీవనానికి అవసరమైన ప్రధాన రహదారులు, డక్ట్ లు, డ్రెయిన్ లు, వరద నీటి ప్రవాహానికి అనుగుణంగా కాలువలు, నీటి రిజర్వాయర్‌లు, సురక్షిత తాగునీరు లాంటి సదుపాయాలకు సంబధించిన ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం సీఆర్డీఏకు స్పష్టం చేసింది.రాజధాని అభివృద్ధికి ఏపీ సీఆర్‌డీఏ సమర్పించిన ప్రతిపాదనలు ఇచ్చారు. కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదించిందని ప్రకటించారు. ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ ప్రపంచ బ్యాంకు, ఏడీబీ చెరో 800 మిలియన్ డాలర్ల మేర ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చాయి. అవసరమైన మిగతా నిధులను కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకుంటుందని ఉత్తర్వుల్లో వివరించారు. ఈ మేరకు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం పొందేందుకు ఏపీ సీఆర్‌డీఏ కు అధికారం కల్పిస్తూ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.అమరావతి అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికల ఆధారంగా దశల వారీగా బ్యాంకుల నుంచి నిధులు పొందేందుకు ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సూచించింది. రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికల కోసం బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపుల పైనా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. సీఆర్డీఏ కమిషనర్ అధీనంలోనే ఈ అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికలు అమలు చేయనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. సోమవారం, మంగళవారం దిల్లీలో ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రుణ సహకారంపై సీఆర్‌డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ ఒప్పందం చేసుకొనే వేళ ప్రభుత్వం ఈ నిధుల వినియోగం పైన స్పష్టత ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

# కులగణన అందుకే: ప్రజలకు అనుమానాలున్నాయన్న కేటీఆర్

కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏడాది అయిందని.. ఇప్పుడు కుల గణన పేరుతో మరో మోసానికి తెరతీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.హనుమకొండలో నిర్వహించిన బీఆర్ఎస్ నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. చేతి గుర్తుకు ఓటేసిన పాపానికి చేతివృత్తిదారుల గొంతుకోశారని విమర్శించారు.వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ధ్వజమెత్తారు. కొత్త పథకాలు దేవుడెరుగు. ఉన్న పథకాలకే పాతరేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాగానే రైతుబంధు, దళితబంధు పథకాలు ఆగిపోయాయని కేటీఆర్ అన్నారు. బీసీల ఓట్ల కోసం కులగణన అనే కొత్త నాటకం మొదలుపెట్టారని కేటీఆర్ మండిపడ్డారు.కులగణనలో 175 ప్రశ్నలు అడుగుతున్నారని కేటీఆర్ తెలిపారు. బ్యాంకుల్లో డబ్బు ఎంత ఉంది? ఇంట్లో ఏసీ ఉందా? ఫ్రిజ్ ఉందా? అని అడుగుతున్నారని పేర్కొన్నారు. దీనిపై కులగణన కోసం వెళ్లిన అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. బీసీల ఓట్ల కోసం అధికారులను బలిపశువులను చేస్తున్నారని మండిపడ్డారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు కేటీఆర్. బీసీలకు 42 శాతం హామీలు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీలకు మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదని విమర్శించారు.కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వ శాఖ ఉండాలని గతంలో కేసీఆర్ కోరారని గుర్తు చేశారు కేటీఆర్. కాంగ్రెస్ నేతల చిత్తశుద్ధిని ప్రజలు అనుమానిస్తున్నారని తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి కోసమే తెలంగాణలో కులగణన సర్వే చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కులగణన అంటున్నారు కానీ.. బీసీల రిజర్వేషన్ గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. బీసీ యువతకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు చెప్పారని తెలిపారు. ఒక్క బీసీ బిడ్డకు అయినా రూ.10 లక్షల వడ్డీ లేని రుణం ఇచ్చారా అని ప్రశ్నించారు.

# "ఏక్ రహేంగే తో సేఫ్ రహేంగే".. జారండ్‌లో నినదించిన మోడీ..

90వ దశకంలో ఓబీసీ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పించిన తర్వాత కాంగ్రెస్ ఇప్పటి వరకు లోక్‌సభ ఎన్నికల్లో 250 సీట్లను దాటలేదని, కాబట్టి కాంగ్రెస్ ఓబీసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని, అనేక కులాలను విభజించాలని కోరుకుంటోందని ప్రధాని ఆరోపించారు. ఓబీసీల ఐక్యత దేశాన్ని బలోపేతం చేసిందని అన్నారు. కాంగ్రెస్, జేఎంఎం పార్టీలు ఓబీసీలు తమలో తాము పోరాడాలని ప్లాన్ చేస్తున్నాయంటూ ఆరోపణలు చేవారు. "ఓబీసీ కమ్యూనిటీ విచ్ఛిన్నం కావాలని మీరు అనుకుంటున్నారా..? మీరు విడిపోతే మీ గొంతు బలహీనపడుతుంది. ఏక్ రహేంగే తో సేఫ్ రహేంగే" అని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు.జారండ్‌కు చెందిన చాలా మంది యువకులు ఆర్మీలో ఉన్నారని ప్రధాని చెప్పారు. "జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 వల్ల మనం చాలా మంది జవాన్లను కోల్పోయాం. మోడీ ఈ గోడను బద్దలు కొట్టారు. కానీ కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలకు ఇది ఇష్టం లేదు. దేశానికి స్వాతంత్ర్యం, రాజ్యాంగం వచ్చిన ఏడు దశాబ్ధాల వరకు అంబేద్కర్ రాజ్యాంగం కాశ్మీర్‌లో అమలు కాలేదు. అక్కడి దళితులు, ఆదివాసీలకు రిజర్వేషన్లు లభించలేదు. ఆర్టికల్ 370 తొలిగిన తర్వాత, అక్కడ అంబేద్కర్ రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేశారు" అని మోడీ అన్నారు.రాష్ట్రంలోనికి బంగ్లాదేశ్ చొరబాట్లను అడ్డుకుంటామని ప్రధాని హామీ ఇచ్చారు. జారండ్ తన కుమార్తెలు, ప్రజల ఆధీనంలో ఉన్న భూమి భద్రత కోసం ఎన్డీయే ప్రభుత్వం అవసరమని ప్రధాని మోడీ అన్నారు. దేశంలో అత్యంత సంపన్నమైన జారండ్‌ని మనం నిర్మించాలని, తాను జారండ్ ప్రజల సాయం, ఆశీర్వాదం కోసం వచ్చామని, బీజేపీని గెలిపించాలని ఆయన అన్నారు. జారండ్‌లో నవంబర్ 13 మరియు 20 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఓట్లు లెక్కించబడతాయి.

# మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

మహారాష్ట్రలో ఎన్నికల కుంపటి బాగా రగులుకుంది. ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల హామీలతో హోరెత్తిస్తున్నాయి. తాజాగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మహారాష్ట్ర ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో విడుదల చేశారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో మేనిఫెస్టోను ఆవిష్కరించారు.ఈ సభలో కేంద్రమంత్రి పియూష్ గోయల్ , మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ భవాంకులే, ముంబయి బీజేపీ అధ్యక్షుడు ఆశిష్ షేలార్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈ మేనిఫెస్టోలో... మహారాష్ట్రలో వృద్ధుల పెన్షన్ ను రూ.2,100కు పెంచుతామని తెలిపారు. మహారాష్ట్రలో యువతకు 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని పేర్కొన్నారు. మహారాష్ట్రలో స్కిల్ సెన్సస్ చేపడతామని అమిత్ షా వెల్లడించారు. మహిళల లఖ్ పతి దీదీ పథకాన్ని మరింత విస్తరిస్తామని చెప్పారు.ఎరువులపై రైతులు చెల్లించే జీఎస్టీని తిరిగి ఇచ్చేస్తామని, తద్వారా ఆర్థికభారం తగ్గిస్తామని వివరించారు. మహారాష్ట్రలో పరిశ్రమల అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. రూ.25 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకుంటామని అమిత్ షా వివరించారు. మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు, నవంబరు 20న ఒకే విడతలో ఎన్నికలు జరపనున్నారు. ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా మీ బాషా మార్చుకొండి



శాసనసభ / హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ ని బుల్డోజర్లతో తొక్కిస్తా కుక్క చావు చస్తావ్ అంటూ పిచ్చిగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్న.సీఎం రేవంత్ భాష గీత దాటిపోతుంది, ప్రజాస్వామ్యంలో ఇలాంటి వాటికి చోటు లేదు, మార్పు వస్తుందని ఆశించిన వారికి నిరాశ మిగిలి పైగా ఇప్పుడు నీ బాషా చూసి సాధారణ ప్రజలు కూడా విరక్తి చెందుతున్న పరిస్థితి కనిపిస్తుంది.రాజకీయాల్లో హుందా తనాన్ని ప్రజలు కోరుకుంటారు, ఇలాంటి తిట్లందుకుంటే తాత్కలికంగా కొంత మంది సంతోషపడవచ్చు కానీ దీర్ఘ కాలంలో రాష్ట్ర ప్రయోజనాలు, ప్రతిష్ట దెబ్బ తిని ఎనలేని నష్టం వాటిల్లుతుంది.మీ పార్టీ నాయకులు కూడా మీ బాటను అనుసరిస్తే రాష్ట్ర రాజకీయాల్లో తిట్ల పురాణాలు మాత్రమే వినిపిస్తాయి, దయచేసి ప్రజల కోసం రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇప్పటికైనా మీ బాషా మార్చుకుంటే మంచిది లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిస్తున్నాం.

# ఈ కాలంలో ఆస్తమా నుంచి విముక్తి చెందాలంటే..

## పాటించాల్సిన చిట్కాలు ఇవే!



సాధారణంగా చాలా మందికి ఆస్తమా సమస్య ఉంటుంది. ముఖ్యంగా చలికాలంలో అయితే చెప్పక్కర్లేదు. సీజన్ ప్రారంభం అవుతుందంటే చాలు.. దగ్గు, జలుబు, ఆస్తమా ఇలా అన్ని సమస్యలు కూడా వస్తాయి.మిగతా సీజన్‌లతో పోలిస్తే చలికాలంలో ఆస్తమాతో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ ఆస్తమా అనేది తీవ్రమైన శ్వాసకోశ వ్యాధి. ఈ వ్యాధి శ్వాసకోశ మార్గంలో వాపు ఉంటుంది. దీంతో చలికాలం వచ్చిందంటే చాలు పెద్దవాళ్లకే కాకుండా.. చిన్న పిల్లలు కూడా ఈ సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. చలి కాలంలో ఆస్తమా వస్తే.. ఆడకపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, ఛాతీ నొప్పి వంటి లక్షణాలు అన్ని కనిపిస్తాయి. ఆస్తమాకి చికిత్స తీసుకోకపోతే సమస్య ఎక్కువ అవుతుంది. చలికాలం అంతా చల్లని పదార్థాలు తాగలేక, ఆస్తమాతో ఇబ్బంది పడుతుంటారు. ఈ సమస్య నుంచి విముక్తి చెందాలంటే తప్పకుండా డైలీ లైఫ్‌లో కొన్ని చిట్కాలు పాటించాలి. మరి అవేంటో తెలియాలంటే స్టోరీ మొత్తం చదివేయండి.**తులసి :** ఔషధ గుణాలు ఉండే తులసి ఆకులతో ఆస్తమాను తగ్గించుకోవచ్చు. హిందువులు తులసి మొక్కను చాలా పవిత్రంగా పూజిస్తారు. అయితే ఈ తులసి ఆకుల్లో దగ్గును తగ్గించే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శ్వాసనాళంలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. అలాగే శ్వాసకోశ వాపును కూడా తగ్గిస్తుంది. రోజూ ఒక 5-10 తులసి ఆకులను నీటిలో వేసి మరిగించాలి. ఇలా తయారు చేసిన గోరువెచ్చని నీటిలో కాస్త తేనె కలుపుకుని తాగితే.. ఆస్తమా తగ్గడంతో పాటు రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అయితే సమస్య తీవ్రంగా ఉంటే రోజుకు ఒకటి నుంచి రెండుసార్లు తాగితే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. డైలీ ఇలా తాగడం వల్ల గొంతులో ఉన్న కఫం అంతా పోతుంది. అయితే ఈ తులసి నీరు తాగలేని వారు ఆకులను డైలీ నమిలిన కూడా మంచి ఫలితం ఉంటుంది.**లైకోరైస్ :** ఈ లైకోరైస్‌ను ఆయుర్వేదంలో బాగా ఉపయోగిస్తారు. ఇది గొంతులో ఉండే కఫాన్ని తగ్గిస్తుంది. ఆస్తమా రోగులకు ఈ లైకోరైస్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దగ్గు నుంచి తొందరగా ఉపశమనాన్ని ఇచ్చి గొంతులో ఉండే మంటలను తగ్గిస్తుంది. తేనే లేదా గోరువెచ్చని నీటిలో ఈ పౌడర్ కలిపి తాగడం వల్ల ఊపిరితిత్తుల సంబంధిత సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. లైకోరైస్‌తో టీ చేసి కూడా తాగవచ్చు. సాధారణంగా టీ చేసుకుని అందులో ఈ లైకోరైస్‌ను కలిపి కూడా తాగడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. అయితే దీన్ని రోజుకి రెండు సార్లు తాగడం వల్ల ఆస్తమా సమస్య నుంచి తొందరగా విముక్తి చెందుతారు.**అల్లం :** సాధారణంగా ప్రతి ఇంట్లో అల్లం వాడతారు. కొందరు దీనిని టీలో ఉపయోగిస్తే మరికొందరు వంటలల రుచిని పెంచడానికి ఉపయోగిస్తారు. అల్లంలో పోషక గుణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆస్తమాను ఈజీగా తగ్గిస్తాయి. రోజూ తాగే టీలో లేదా డైరెక్ట్‌గా అల్లం ముక్కను తినడం వల్ల ఆస్తమా సమస్య తొందరగా తగ్గుతుంది. అలాగే నీటిలో కాస్త తేనె, నిమ్మరసం, అల్లం కలిపి తాగడం వల్ల కూడా సమస్య నుంచి బయటపడతారు. ఈ వాటర్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఊపిరితిత్తుల సమస్యలు తగ్గడంతో పాటు దీర్ఘకాలిక సమస్యల నుంచి విముక్తి చెందుతారు.

# ఈ శనగలు తినడం వల్ల కలిగే లాభాలు తెలిస్తే..

## షాక్ కావడం గ్యారెంటీ!



శనగల్లో చాలా రకాలు ఉన్నాయి. వీటిని డైలీ ఏదో ఒక సమయంలో తినడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. అయితే చాలా మంది టైమ్ పాస్‌కి కాల్చిన శనగలను ఎక్కువగా తింటుంటారు.నిజం చెప్పాలంటే వారికి ఆ కాల్చిన శనగల వల్ల ప్రయోజనాలు ఉంటాయని అసలు తెలీదు. కానీ ఏదో నిద్ర వస్తుందని, టైమ్ పాస్‌కి తింటుంటారు. ఈ కాల్చిన శనగల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిని డైలీ తినడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులోని ఫైబర్ జీవక్రియ రేటును పెంచడంతో పాటు జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఇందులో ప్రొటీన్లు, కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలని ప్లాన్ చేస్తున్న వారు ఈ కాల్చిన శనగలను తినడం వల్ల ఈజీగా తగ్గుతారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆరోగ్యంగా బరువు తగ్గుతారు. అలాగే కొందరు మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారికి ఈ శనగలు బాగా ఉపయోగపడతాయి. వీటిని తినడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. దీంతో ఈ సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. అయితే కొందరు ఈ కాల్చిన శనగలను తొక్కలు తీసి తింటారు. ఇలా తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఆ తొక్కలతోనే తినడం వల్ల శరీరానికి ఎక్కువ మొత్తంలో పోషకాలు అందుతాయి.మధుమేహంతో బాధపడుతున్నవారికి కూడా కాల్చిన శనగలు బాగా ఉపయోగపడతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి బాగా ఉపయోగపడుతుంది. ఇందులో ప్రొటీన్స్, కార్బోహైడ్రేట్స్, తేమ, కాల్షియం, ఫైబర్, ఐరన్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలు ఆరోగ్యంగా ఉండటానికి బాగా సహాయపడతాయి. కొందరు ఎక్కువగా కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారు రోజూ ఈ శనగలను తినడం వల్ల గ్యాస్ట్రిక్, అజీర్ణం, కడుపు నొప్పి, ఉబ్బరం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఈ కాల్చిన శనగల్లో మోనోశాచురేటెడ్, పాలీ అన్‌సాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఈ కాల్చిన శనగలలో ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో బాగా సహాయపడతాయి. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. డైలీ కనీసం గుప్పెడు శనగలను తినడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావు. ఈ శనగల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని ఉదయం పూట తినడం వల్ల రోజంతా ఎలాంటి నీరసం లేకుండా యాక్టివ్‌గా ఉంటారు. కొందరు ఉదయం లేచినప్పటి నుంచి నీరసంగా ఉంటారు. అలాంటి వారు ఉదయం పూట వీటిని తినడం వల్ల ఎనర్జిటిక్‌గా ఉంటారు. తప్పకుండా వీటిని తినడం డైలీ డైట్‌లో యాడ్ చేసుకోవడం మంచిది.

# ఏంటి ఇన్ని రోజులు మనం తినేది దాల్చిన చెక్క కాదా...

## అసలైన దాన్ని ఎలా తెలుసుకోవాలంటే ?



భారతీయ వంటకాల్లో సుగంధ ద్రవ్యాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మసాలాలు ఆహారానికి రుచిని జోడించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి.వీటిలో ముఖ్యమైనది దాల్చినచెక్క. ఇది దాని రుచి, సువాసన కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఇంతకుముందు దీనిని కరెన్సీగా కూడా ఉపయోగించారు. దాల్చిన చెక్క, దాని బెరడును మసాలాగా ఉపయోగిస్తారు. ఇది పురాతన కాలం నుండి జ్వరం, వాపు, జలుబు, వాంతుల చికిత్సకు విస్తృతంగా ఉపయోగించబడింది. దాల్చిన చెక్క కర్రలు, పొడి, టీ , నూనె రూపంలో లభిస్తుంది. దాల్చిన చెక్క దాదాపు ప్రతి భారతీయ ఇంటిలో ఉపయోగించే ఒక మసాలా. ఇది దాని రుచి, సువాసనకు మాత్రమే కాకుండా, దాని ఆరోగ్య ప్రయోజనాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఈ మసాలా రక్తంలో చక్కెరను నియంత్రించడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు కూడా ప్రసిద్ధి చెందింది. అయితే గత కొన్నేళ్లుగా దీని పేరుతో మోసం జరుగుతోంది. భారతదేశంలోని దాదాపు కోట్లాది మంది ప్రజలు ప్రతిరోజూ ఈ మోసానికి బాధితులవుతున్నారు. ఈ వార్తలో ఆ మోసం ఏంటో చూద్దాం.

**మనం నిజంగానే నకిలీ దాల్చినచెక్క తింటున్నామా? :** నిజానికి దాల్చిన చెక్కగా భావించి ఏళ్ల తరబడి తింటున్నది వేరే. దీనిని "కాస్టర్ షెల్" (కాసియా) అంటారు. ఇది రూపం, వాసన, రుచిలో దాల్చినచెక్కను పోలి ఉంటుంది. అయితే అది దాల్చిన చెక్క కాదు. దీన్ని తినడం వల్ల మీరు తీవ్ర అనారోగ్యానికి గురవుతారు. మార్కెట్‌లో దీని ధర దాల్చినచెక్క కంటే చాలా తక్కువ. పైన ఇచ్చిన చిత్రంలో మీరు రెండింటి మధ్య వ్యత్యాసాన్ని స్పష్టంగా చూడవచ్చు.

**రెండింటి మధ్య అతిపెద్ద తేడాలు :** "కాస్టర్ షెల్" (కాసియా), నిజమైన దాల్చినచెక్క (సిన్నమోమమ్ వెరమ్) మధ్య అనేక తేడాలు ఉన్నాయి. అతి పెద్ద వ్యత్యాసం ఏమిటంటే, రెండూ వేర్వేరు చెట్ల నుండి లభిస్తాయి. ఆముదం పెంకు చెట్టు సిన్నమోమమ్ కాసియా కుటుంబానికి చెందినది. అయితే నిజమైన దాల్చినచెట్టు సిన్నమోమమ్ వెరమ్ కుటుంబానికి చెందినది. ఇది కాకుండా, రెండింటి రసాయన లక్షణాలలో ముఖ్యంగా కొమారిన్ పరిమాణంలో చాలా తేడా ఉంది. కాస్టర్ షెల్ (కాసియా)లో కొమరిన్ పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది. నిజ దాల్చిన చెక్కలో కొమరిన్ పరిమాణం తక్కువగా ఉంటుంది.

కొమారిన్ అనేది ఒక రకమైన రసాయన సమ్మేళనం, ఇది సాధారణంగా మూలికలు, సుగంధ ద్రవ్యాలలో కనిపిస్తుంది. దీని అధిక పరిమాణం శరీరానికి హానికరం. దీన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల కాలేయ సమస్యలు, కిడ్నీ సమస్యలు కూడా వస్తాయి. అంతే కాకుండా దీన్ని ఎక్కువ సేపు తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు వచ్చే అవకాశాలు కూడా ఎక్కువ.

**నకిలీని ఎలా గుర్తించాలి :** మీరు దాల్చినచెక్క ప్యాకెట్ కొనుగోలు చేస్తుంటే, మీ ప్యాకెట్‌పై సిన్నమోమన్ అని రాసి ఉంటుంది. అయితే అది నకిలీదైతే దానిపై కాసియా అని రాస్తారు. కానీ ఒలిచిన దాల్చిన చెక్కలో ఈ సదుపాయం లేదు. మీరు వదులుగా ఉన్న దాల్చినచెక్కను కొనుగోలు చేస్తుంటే, దానిని చూడటం ద్వారా మీరు దానిని గుర్తించవచ్చు. ఇది కాకుండా, మీరు దాని రంగు, వాసన ద్వారా కూడా గుర్తించవచ్చు.

# గుర్తుంచుకోండి.. బ్యాంక్ లాకర్ రూల్స్ మారాయి.. టాప్ బ్యాంక్‌లలో ఎంత డబ్బు చెల్లించాలో తెలుసా ?



ప్రస్తుతం ప్రజలకు బ్యాంకులపై బాగా నమ్మకం పెరిగింది. సాధారణంగా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు ఉంచితే ఇబ్బంది ఉండదని అనుకుంటారు. అయితే విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు భద్రపరచుకునేందుకు కూడా ప్రజలు బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు.ముఖ్యంగా ఇంటి దొంగను దేవుడు కూడా పట్టుకోలేడు అన్న సామెతతో ఇంట్లోని విలువైన వస్తువులు భద్రపరచాలనే ఉద్దేశంతో బంగారం, ఆస్తుల పత్రాలను బ్యాంకు లాకర్లలో భద్రపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకు లాకర్‌ను నిర్వహించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా తప్పని సరిగా తీసుకోవాలి. అలాగే బ్యాంకు లాకర్లను ఓపెన్ చేయడానికి కొంత డబ్బులు కూడా చెల్లించాల్సి ఉంటుంది. అయితే బ్యాంకు లాకర్లు అందరికీ బ్యాంకులు అందించవు. బ్యాంకుల్లో లాకర్లను పొందేందుకు, ఖాతాదారులు కొన్ని నియమాలను పాటించాలి. నగలు, ముఖ్యమైన పత్రాలు, ఇతర విలువైన వస్తువులను నిల్వ చేయడానికి బ్యాంక్ లాకర్ ఒక సురక్షితమైన ప్రదేశం. చాలా బ్యాంకులు తమ ఖాతాదారులకు లాకర్లను అందజేస్తాయి. అయితే, వాటి లభ్యత మారుతూ ఉంటుంది.ఇటీవల బ్యాంక్ లాకర్‌కు సంబంధించిన సౌకర్యాల అద్దె, భద్రత, నామినేషన్‌కు సంబంధించిన కొన్ని నియమాలు మార్చబడ్డాయి. దేశంలోని అగ్రశ్రేణి బ్యాంకులైన ఎస్‌బీఐ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, పీఎన్‌బీల్లో ఈ నిబంధనను అమలు చేయనున్నారు. ఈ అన్ని బ్యాంకుల మధ్య ఛార్జీల వివరాలను, ఇప్పుడు ఎంత ఎక్కువ డబ్బు చెల్లించాల్సి ఉంటుందో ఈ కథనంలో తెలుసుకుందాం. వ్యక్తిగత కస్టమర్‌లు, భాగస్వామ్య సంస్థలు, పరిమిత కంపెనీలు, క్లబ్‌లు మొదలైన వివిధ వర్గాల కస్టమర్‌లకు బ్యాంక్ లాకర్ సౌకర్యాలను బ్యాంకులు అందిస్తాయి. అయితే మైనర్‌ల పేరుతో బ్యాంకులు లాకర్లను కేటాయించడం లేదు. వార్షిక అద్దె ప్రాతిపదికన లాకర్ సేవలను అందిస్తూ, బ్యాంకులు తమ కస్టమర్లకు ఒక రకమైన లీజుదారుగా వ్యవహరిస్తాయి. భద్రత పరంగా, బ్యాంకులు ఖాతాదారుల విలువైన వస్తువులను వారి రుసుము కంటే చాలా సురక్షితమైనవని హామీ ఇస్తున్నాయి. బ్యాంకులో నగదును ఉంచినప్పుడు దాని భద్రతకు వారు బాధ్యత వహించరు. అందువల్ల, అదే నిల్వ చేసేటప్పుడు ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలి.లొకేషన్‌ను బట్టి ఛార్జీలు మారుతూ ఉంటాయి. SBI, ICICI బ్యాంక్, HDFC బ్యాంక్, PNB లాకర్ అద్దె బ్యాంకు శాఖ, స్థానం, లాకర్ పరిమాణంపై ఆధారపడి మారుతుది. దాని వివరాలను అర్థం చేసుకుందాం. బ్యాంక్ కొత్త రేటును విడుదల చేసింది.

**ఎస్ బీఐ లాకర్ అద్దె**

చిన్న లాకర్: రూ. 2,000 (మెట్రో/అర్బన్), రూ. 1,500 (సెమీ-అర్బన్/రూరల్)

మీడియం లాకర్: రూ. 4,000 (మెట్రో/అర్బన్), రూ. 3,000 (సెమీ-అర్బన్/రూరల్)

పెద్ద లాకర్: రూ. 8,000 (మెట్రో/అర్బన్) , రూ. 6,000 (సెమీ-అర్బన్/రూరల్)

అదనపు పెద్ద లాకర్: రూ. 12,000 (మెట్రో/అర్బన్), రూ. 9,000 (సెమీ-అర్బన్/రూరల్)

**ICICI బ్యాంక్ లాకర్ అద్దె**

గ్రామీణ ప్రాంతాలు: రూ.1,200 నుండి రూ.10,000

సెమీ అర్బన్ ప్రాంతాలు: రూ. 2,000 నుండి రూ. 15,000

పట్టణ ప్రాంతాలు: రూ. 3,000 నుండి రూ. 16,000

మెట్రో: రూ.3,500 నుంచి రూ.20,000

మెట్రోం స్థానం: రూ. 4,000 నుండి రూ. 22,000

**hdfc బ్యాంక్ లాకర్ ఛార్జీలు**

మెట్రో శాఖలు: రూ.1,350 నుంచి రూ.20,000

పట్టణ ప్రాంతాలు: రూ. 1,100 నుండి రూ. 15,000

సెమీ అర్బన్ ప్రాంతాలు: రూ.1,100 నుండి రూ.11,000

గ్రామీణ ప్రాంతాలు: రూ.550 నుండి రూ.9,000

**pnb లాకర్ ఛార్జీలు :**

గ్రామీణ ప్రాంతాలు: రూ.1,250 నుండి రూ.10,000

పట్టణ ప్రాంతాలు: రూ. 2,000 నుండి రూ. 10,000

కస్టమర్‌లకు 12 ఉచిత సందర్శనల సౌకర్యాన్ని బ్యాంక్ అందిస్తుంది. ఆ తర్వాత ప్రతి అదనపు సందర్శనకు రూ. 100 రుసుము వసూలు చేస్తుంటాయి బ్యాంకులు.

# గాడిద పాలను ఏ రాష్ట్ర ప్రజలు ఎక్కువగా విక్రయిస్తున్నారో తెలుసా ?



పాలు తాగడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. పాలలో క్యాల్షియం, ప్రొటీన్, విటమిన్ బి, విటమిన్ డి వంటి పోషకాలు ఉంటాయి.సాధారణంగా ప్రజలు ఆవు, గేదె పాలు తాగుతారు. కొన్ని కొన్ని చోట్ల మేక పాలు కూడా తాగుతారు. ప్రపంచంలో పాల ఉత్పత్తిలో భారతదేశం మొదటి స్థానంలో ఉంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం 18.61 కోట్ల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. కానీ ఈ రోజు మనం సాధారణ పాల గురించి మాట్లాడడం లేదు. ఈ రోజు మనం గాడిద పాల గురించి చెప్పుకుంటున్నాం. ఇది వింటే మీరు షాక్ అవ్వాల్సిందే. కానీ ప్రస్తుతం గాడిద పాలకు చాలా డిమాండ్ ఉంది. గాడిద పాల చుక్క ధర కూడా బంగారంతో సమానం. గాడిద పాలు ఎందుకు ఖరీదైనవి? భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రజలు ఈ వ్యాపారం చేస్తారు? మొత్తం సమాచారాన్ని మీకు తెలియజేస్తాము.**గాడిద పాలు ఎందుకు చాలా ఖరీదైనవి? :** సాధారణ పాలను లీటరు రూ.60-80కి పొందవచ్చు. కాగా గాడిద పాలు లీటరుకు 5 వేల నుంచి 6 వేల రూపాయల వరకు లభిస్తున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో గాడిద పాలకు మంచి డిమాండ్ ఉంది. నిజానికి, గాడిద పాలు ఆరోగ్య సంబంధిత సమస్యలను తొలగించడంలో చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. కాబట్టి దీనితో పాటు, బ్యూటీ సప్లిమెంట్లలో కూడా దీనిని విరివిగా ఉపయోగిస్తారు. సాధారణ పాలతో పోలిస్తే గాడిద పాలు చాలా ఖరీదైనవి కావడానికి ఇదే కారణం.ఉత్తర సెర్బియాలో, చాలా మంది ప్రజలు గాడిద పాలతో చేసిన జున్ను కొనుగోలు చేస్తారు. ఈ పన్నీర్ ధర కిలో రూ.70 వేల వరకు పలుకుతోంది. గాడిద పాల చీజ్‌ని ప్యూయెల్ చీజ్ అంటారు. గాడిద పాలను యాంటీ ఏజింగ్ ఉత్పత్తులను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. కాబట్టి ఆవు , గేదె పాలకు అలెర్జీ ఉన్నవారు గాడిద పాలతో చేసిన ఉత్పత్తులను తినవచ్చు. ప్రపంచంలోని అత్యంత అందమైన మహిళల్లో ఈజిప్టు రాణి క్లియోపాత్రా గురించి గాడిద పాలు గురించి ఒక కథ కూడా ఉంది. ఆమె గాడిద పాలతో స్నానం చేసేది. తద్వారా వారి అందం చెక్కుచెదరకుండా ఉంటుంది.**భారత్‌లో అత్యధికంగా గాడిద పాల వ్యాపారం జరిగేది ఈ రాష్ట్రాల్లోనే :** గత కొన్నేళ్లుగా భారతదేశంలో గాడిద పాల వ్యాపారం గణనీయంగా పెరిగింది. రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో చాలా మంది ఈ వ్యాపారం చేస్తుంటారు. ఖరానీ జాతి గాడిద పాలు రాజస్థాన్‌లో చాలా ప్రసిద్ధి చెందాయి. కాబట్టి గుజరాత్‌లో హలారీ గాడిద పాలు ఎక్కువగా అమ్ముడవుతాయి.**గాడిద పాల ఉపయోగాలు :** దగ్గు, పేగు సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు గాడిద పాలు ఉత్తమ ఔషధంగా చెబుతారు. ఇన్ఫెక్షన్లు, కోరింత దగ్గు, కీళ్లనొప్పులు, వైరల్ ఫీవర్లు, ఆస్తమా, గాయాలను నయం చేసేందుకు గాడిద పాలను ఔషధంగా ఉపయోగిస్తారని నిపుణులు సూచిస్తున్నారు. గాడిద పాలలో యాంటీ మైక్రోబియల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. అవి శరీరాన్ని ఇన్ఫెక్షన్లు, బాక్టీరియా, ఇతర వైరస్ల నుండి రక్షిస్తాయి. గాడిద పాలు తీసుకోవడం వల్ల నిద్రలేమి, ఎసిడిటీ, ఎగ్జిమా, సిఫిలిస్, గజ్జి, దురద, తామర వంటి సమస్యల నుంచి బయటపడవచ్చు. రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. గాడిద పాలలో ఉండే లాక్టోస్ ఎముకలను దృఢంగా మార్చడంలో ఉపయోగపడుతుంది

# ఈ ఎలక్ట్రికల్ సైకిల్‌ని ఒక్కసారి రీచార్జ్ చేస్తే 105 కి.మీ పోవచ్చు.. ధర, ఫీచర్స్ ఏంటంటే..!

ఈ రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో చాలా మంది ఎలక్ట్రిక్ వెహికిల్స్‌పైన దృష్టిసారిస్తున్నారు. మీరు పెట్రోల్ టూవీలర్ వాడి, మనీ అంతా పెట్రోల్‌కే ఖర్చు అయిపోతోంది అని అనుకుంటే..మార్కెట్‌లోకి వచ్చిన కొత్త ఎలక్ట్రిక్ సైకిల్ ఎంచుకోవచ్చు. దీనికి మైలేజ్ ఎక్కువ ఉంది. ఆఫర్ ఉంది. టెస్ట్ రైడ్ కూడా చెయ్యవచ్చు. నచ్చితే కొనుక్కోవచ్చు. మరి ఆ సైకిల్ పేరు హమ్ భారత దేశ మొదటి మల్టీ యుటిలిటీ ఈ-సైకిల్ అని ప్రచారంలో ఉంది. దీన్ని కార్గో ఈ-సైకిల్ అని కూడా అంటున్నారు.. అందువల్ల సామాన్లు తీసుకెళ్లేందుకు అనుకూలంగా ఉంటుంది అంటున్నారు. ఈ సైకిల్ 120 కేజీల లోడ్‌ని మొయ్యగలదు. రోజువారీ అవసరాలకు చాలా బాగుంటుంది. అన్ని రకాల రోడ్లపై వెళ్లగలదని అంటున్నారు.బ

**E Cycle బెస్ట్ ఆప్షన్..**

ఈ సైకిల్ బ్యాటరీని ఫుల్‌గా ఛార్జ్ చేస్తే.. 105 కిలోమీటర్ల మైలేజీ వస్తుంది. బ్యాటరీకి 3 ఏళ్ల వారంటీ ఉంది. బ్యాటరీని బయటకు తియ్యవచ్చు. అలాగే.. ఇది గంటకు 25 కిలోమీటర్ల వేగంతో వెళు ంది. సైకిల్ కొన్నవారికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన అవసరం లేదు. అలాగే.. దీనికి డ్రైవింగ్ లైసెన్స్ కూడా అక్కర్లేదు. ఈ సైకిల్‌ని విరగకుండా ఉండేలా తయారు చేసినట్టు తెలుస్తుంది.. దీనికి యూనిక్ ట్రెల్స్ డిజైన్ ఉండడంతో దీనిని రఫ్ అండ్ టఫ్‌గా వాడుకోవచ్చు. టిగ్ వెల్డెడ్ స్టీల్ ఫ్రేమ్ వాడారు. దీనికి IP 67 ఉంది. అందువల్ల ఇది నీటిలో వెళ్లిన కూడా పాడవదు. ఈ సైకిల్ బరువు దాదాపే 27 కేజీల వరకు ఉంటుంది. ఈ సైకిల్‌కి పెద్ద సీటు ఉండడంతో పాటు 15కి పైగా యాక్సెసరీలు తీసుకెళ్లేలా ఇచ్చారు.




ఈ ఎలక్ట్రికల్ సైకిల్‌ని ఒక్కసారి రీచార్జ్ చేస్తే 105 కి.మీ పోవచ్చు.. ధర, ఫీచర్స్ ఏంటంటే..!


ఇంకా.. ఎక్కడైనా, ఎప్పుడైనా ఛార్జ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో పెడల్ అసిస్ట్, స్పోర్ట్స్ మోడ్, ఎకో మోడ్ ఉంది కాబట్టి మీకు కావాల్సిన ఆప్షన్ ఎంచుకొని ప్రయాణించవచ్చు. 9 సెకన్లలో గంటకు 25కి.మీ వేగాన్ని అందుకుంటుంది. అలాగే.. ఈ సైకిల్‌కి డ్యూయల్ డిస్క్ బ్రేక్స్ ఉన్నాయి. మల్టీ ఫంక్షనల్ డిస్‌ప్లే , షాకర్‌తో స్ప్రింగ్ సస్పెన్షన్ ఉంది. ఇంకా పవర్‌ఫుల్ హెడ్ అండ్ టెయిల్ లైట్స్ ఉన్నాయి. ఈ సైకిల్‌ని మొబైల్ యాప్‌తో కనెక్ట్ చేసుకోవచ్చు. జీపీఎస్ ట్రాకర్‌తో ఎక్కడుందో లొకేట్ చేసుకునే విధంగా కూడా దీనిని రూపొందించడం విశేషం. నాలుగు రంగులలో ఈ సైకిల్ లభ్యం కానుంది. ఆరెంజ్, బ్లాక్, బెర్రీ బ్లూ, కార్బన్ గ్రే కలర్స్‌లో లభిస్తోంది. ప్రస్తుతం ఈ-సైకిల్ ధర రూ.31,349 ఉండగా, ఈఎంఐలో రూ.3,999కి పొందొచ్చు. వినియోగదారులు పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చూడొచ్చు.

# 'థ్యాంక్యూ చిరంజీవి గారు'..: కిరణ్ అబ్బవరం పోస్ట్



'క' తో విజయాన్ని అందుకున్నారు నటుడు కిరణ్ అబ్బవరం.ఫాంటసీ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా దీపావళి కానుకగా విడుదలై ఘన విజయాన్ని అందుకుంది.ఈ నేపథ్యంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ చిత్రబృందాన్ని మెచ్చుకున్నారు. ఆదివారం తన నివాసంలో వారిని ప్రత్యేకంగా కలిశారు. సుజీత్, సందీప్ మేకింగ్ స్టైల్, నటీనటులను ప్రశంసించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కిరణ్ అబ్బవరం తాజాగా ఎక్స్ వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేశారు."బాస్ నుంచి ప్రశంసలు. దాదాపు గంటపాటు మాకోసం సమయాన్ని కేటాయించి.. ఎన్నో గొప్ప విషయాలు పంచుకున్నందుకు థ్యాంక్యూ చిరంజీవి గారు. ఈ భేటీని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటా. మిమ్మల్ని కలిసిన ప్రతిసారీ నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది" అని పేర్కొన్నారు.వాసుదేవ్ అనే వ్యక్తి ప్రయాణాన్ని తెలియజేసే విధంగా 'క' చిత్రాన్ని రూపొందించారు. 1970 బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించారు. సుజీత్, సందీప్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. తన్వీ రామ్ హీరోయిన్. కిరణ్ అబ్బవరం నటించిన తొలి పాన్ ఇండియా మూవీ ఇదే. ఈ సినిమా తమకు నచ్చిందని.. క్లైమాక్స్‌ను అస్సలు ఊహించలేకపోయానని బన్నీ వాస్ తెలిపారు. అల్లు అరవింద్, దిల్‌రాజుతోపాటు పలువురు సినీ ప్రముఖులు విజయం పట్ల అభినందనలు తెలిపారు.

# మహేష్ బాబు సినిమాలో విలన్ గా నటిస్తున్న ముగ్గురు స్టార్ హీరోలు.



రాజమౌళి లాంటి దర్శకుడు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో మరొకరు ఉండరని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. ఇప్పటికే ఆయన చేసిన చాలా సినిమాలు మంచి విజయాలను సాధించాయి.ఇక ఇప్పుడు మహేష్ బాబుతో చేస్తున్న సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియాలో తన పేరు మారుమ్రోగి పోవడమే కాకుండా వరల్డ్ లో ఉన్న గొప్ప దర్శకులందరు అతన్ని పొగుడుతారు అంటూ తన సన్నిహితులు సైతం చాలా కాన్ఫిడెంట్ గా చెబుతున్నారు. అయితే మహేష్ బాబుతో చేయబోయే సినిమా విషయానికి వస్తే ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్ళనప్పటికి కొన్ని సెలెక్టెడ్ లొకేషన్స్ ను సెలెక్ట్ చేసి మరి రాజమౌళి ముందుకు సాగుతున్నట్టుగా తెలుస్తోంది. ఇక ఏది ఏమైనా కూడా మహేష్ బాబు రాజమౌళి కాంబినేషన్ లో రాబోతున్న సినిమా ఇండస్ట్రీ హిట్ కొట్టడమే కాకుండా మహేష్ బాబు కెరియర్ లోనే బిగ్గెస్ట్ సక్సెస్ ని సాధించి పెట్టబోతున్నట్టుగా తెలుస్తుంది. అలాగే రాజమౌళి కూడా ఇప్పటివరకు బాహుబలి 2 తో ఇండస్ట్రీ హిట్ ని అందించాడు. కానీ ఇప్పుడు చేస్తున్న సినిమాతో పాన్ వరల్డ్ లోనే ఒక పెను ప్రభంజనాన్ని సృష్టించడానికి రాజమౌళి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది. ఇక ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో ముగ్గురు విలన్స్ ను తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఇక రాజమౌళి చేసే బిజినెస్ స్ట్రాటజీ కూడా చాలా వైల్డ్ గా ఉంటుందని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. ఇలా బిజినెస్ ను దృష్టిలో ఉంచుకొని ఇందులోకి కావాల్సిన ముగ్గురు విలన్స్ కోసం వెతుకుతున్నట్టుగా తెలుస్తోంది. ఆయనకి మలయాళ సినిమా ఇండస్ట్రీ నుంచి పృధ్విరాజ్ సుకుమారన్ కనిపించాడు.అలాగే తమిళ్ సినిమా ఇండస్ట్రీ నుంచి శివ కార్తికేయన్ ఇక బాలీవుడ్ నుంచి జాన్ అబ్రహం లాంటి హీరోలను ఈ సినిమాల్లో విలన్స్ గా చూపిస్తున్నట్టుగా తెలుస్తోంది. అయితే వీళ్ళు ముగ్గురు సినిమాలో ఉండటం వల్ల సినిమా ఇండియాలో భారీగా వర్కౌట్ అవుతుంది.అలాగే హాలీవుడ్ సినిమా మేకర్స్ ని పెద్దగా తీసుకొనప్పటికి కంటెంట్ పరంగా హాలీవుడ్ లో కూడా ఈ సినిమా మెప్పిస్తుందనే ఉద్దేశ్యంతో ఈ సినిమాలో ఇండియాలో ఉన్న టాప్ స్టార్స్ ని తీసుకుంటున్నట్టుగా తెలుస్తోంది.ఇక ఏది ఏమైనా కూడా తనదైన రీతిలో గుర్తింపును సంపాదించుకోవాలంటే మాత్రం ఈ సినిమాతో భారీ సక్సెస్ ను సాధించాల్సిన అవసరమైతే ఉంది..ఇక ఇదిలా ఉంటే తనకంటూ భారీ సక్సెస్ ని సంపాదించుకుంటేనే రాజమౌళి పాన్ వరల్డ్ లో కూడా నిలబడగలుగుతాడు.

# కంగువ'లో పాట పాడిన టాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధాదాస్

ఈ మధ్యకాలంలో నటులు నటీమణులు కేవలం నటనకే పరిమితం కావడం లేదు. కొంతమంది దర్శకత్వ ప్రతిభ చాటుకుంటుంటే మరికొంతమంది రచయితలుగా అవతారం ఎత్తుతున్నారు.అయితే ఇప్పుడు ఒక హీరోయిన్ సింగర్ అవతారమెత్తింది. ఆమె ఎవరో కాదు శ్రద్ధాదాస్ ఇప్పటివరకు నటనతో ఆకట్టుకున్న ఆమె ఇప్పుడు ఒక ప్రొఫెషనల్ ప్లే బాక్స్ సింగర్ అవతారం ఎత్తింది. ఆమెను గాయనిగా ప్రేక్షకులకు దేవిశ్రీప్రసాద్ పరిచయం చేసినట్లు సమాచారం. అసలు విషయం ఏమిటంటే సూర్య హీరోగా కంగువ అనే సినిమా తెరకెక్కింది. శివ దర్శకత్వంలో ఈ సినిమాను జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఈ సినిమాలో సూర్య సరసన దిశా పటాని నటించగా బాబీ డియోల్ సహా అనేక మంది కీలకమైన నటీనటులు కీలక పాత్రలలో నటించారు.ఈ సినిమా 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. సినిమా నుంచి రిలీజ్ అయిన యోలో సాంగ్ ఇప్పటికే అందర్నీ ఎలా దించడమే కాదు యూట్యూబ్లో మిలియన్ల కొద్దీ వ్యూస్ కూడా సాధించింది. ఈ సాంగ్ ని శ్రద్ధాదాస్ ఆలపించినట్లు తెలుస్తోంది. దేవి శ్రీ ప్రసాద్, శ్రద్ధా దాస్, సాగర్ కలిసి ఈ పాట పాడారు. రాకేందు మౌళి అందించిన సంగీతం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ముఖ్యంగా దేవిశ్రీప్రసాద్ సాగర్లతో పోటీగా శ్రద్ధాదాస్ వాయిస్ వినిపిస్తోంది. మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ఈ మధ్యకాలం హైదరాబాదులో జరిగిన మ్యూజికల్ ఈవెంట్లో దేవిశ్రీప్రసాద్ తో కలిసి శ్రద్ధా దాస్ కూడా కొన్ని పాటలు పాడి ఆ ఈవెంట్ కి హాజరైన అందరినీ ఆకట్టుకున్నారు.

# కొత్త ఇంట్లోకి వెళ్లిన వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి..ఆ ఇల్లు ఎవరిదో తెలుసా..?



తెలుగు సినిమా ఇండస్ట్రీలో మెగా ఫ్యామిలీ గురించి మనం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. ఎందుకంటే ఈ ఫ్యామిలీకి ఇండస్ట్రీలో చాలా మంచి గుర్తింపైతే ఉంది.మెగాస్టార్ చిరంజీవి దగ్గర నుంచి ప్రస్తుతం రామ్ చరణ్ వరకు ప్రతి ఒక్కరు కూడా సినిమా ఇండస్ట్రీకి తమ దైన రీతిలో సేవలను అందిస్తూ ముందుకు సాగుతున్నారు. మరి ఇదిలా ఉంటే తమదైన రీతిలో సక్సెస్ ని సాధిస్తున్న ఈ మెగా ఫ్యామిలీ నుంచి వరుణ్ తేజ్ లాంటి యంగ్ హీరో కూడా తమదైన రీతిలో సత్తా చాటుతూ ముందుకు దూసుకెళ్ళడం అనేది నిజంగా ఒక మంచి విషయమనే చెప్పాలి. ఇక ఏది ఏమైనా కూడా తమదైన రీతిలో సత్తా చాటడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న స్టార్ హీరోలు సైతం తమదైన రీతిలో సక్సెస్ లను అందుకుంటూ ముందుకు దూసుకెళు న్నారు. ఇక ఇలాంటి క్రమంలోనే గత సంవత్సరం వరుణ్ లావణ్య త్రిపాఠి లు ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం మనకు తెలిసిందే. ఇక ప్రస్తుతం గత కొద్దిరోజుల నుంచి ఆమె ప్రెగ్నెంట్ గా ఉందనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అయినప్పటికీ వాటికి సంబంధించిన ఫొటోస్ మాత్రమే ఎక్కడ రివిల్ కాలేదు. ఇక ఇదిలా ఉంటే తమదైన రీతిలో సినిమాలు చేస్తూ ముందుకు సాగుతున్న వరుణ్ తేజ్ ఇప్పుడు మట్కా సినిమాతో మరోసారి నవంబర్ 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు.ఇక ఏది ఏమైనా కూడా తనదైన రీతిలో సక్సెస్ అయితే మాత్రం ఆయన స్టార్ హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంటాడు...అంటే వరుణ్ తేజ్ లావణ్య త్రిపాఠి ఇద్దరూ కొత్త ఇంట్లోకి వెళ్లినట్టుగా వార్తలు కూడా వస్తున్నాయి. నిజానికి వీళ్ళిద్దరూ కలిసి కొత్త ఇంట్లోకి వెళ్ళాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నారు.దానికి అనుగుణంగానే నాగబాబు మాజీ ప్రధాని అయిన పీవీ నరసింహారావు గారి ఇల్లుని కొద్ది రోజులపాటు రెంట్ కి తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఇక అందులోకి లావణ్య వరుణ్ తేజ్ ప్రస్తుతం అక్కడే ఉంటున్నట్టుగా తెలుస్తుంది. ఇక దీపావళి సెలబ్రేషన్స్ కూడా అక్కడే జరుపుకున్నట్లు కూడా వార్తలైతే వస్తున్నాయి.పవన్ కళ్యాణ్ కూడా ఈ ఇంటిని ఒకసారి విజిట్ చేసినట్టుగా కూడా తెలుస్తుంది. ఇక ఏది ఏమైనా కూడా తమదైన రీతిలో సత్తా చాటుకుంటున్న మెగా ఫ్యామిలీ ప్రస్తుతం మంచి గుర్తింపును సంపాదించుకుంటూ ముందుకు దూసుకెళ్ళడం అనేది నిజంగా గొప్ప విషయమనే చెప్పాలి.



# దక్షిణాఫ్రికాతో రెండో టీ20..భారత్ బ్యాటింగ్




దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20ల సిరీస్‌లో రెండో మ్యాచ్‌కు టీమ్ ఇండియా సిద్ధమైంది. ఇప్పటికే తొలి విజయాన్ని సొంతం చేసుకున్న భారత్ జట్టు మరో గెలుపుపై కన్నేసింది.గెబేహా వేదికగా మరికాసేపట్లో మ్యాచ్ ప్రారంభం కానుంది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బౌలింగ్ ఎంచుకుంది. భారత్ జట్టు ఎలాంటి మార్పుల్లేకుండానే బరిలోకి దిగుతోంది.దక్షిణాఫ్రికా జట్టు: మార్‌క్రమ్, రికిల్‌టన్, హెండ్రిక్స్, స్టబ్స్, క్లాసెన్, మిల్లర్, జాన్సెన్, సిమ్‌లైన్, గొయెట్జీ, కేశవ్ మహరాజ్, ఎంగబా పీటర్. భారత్ జట్టు: సంజు శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, అవేష్ ఖాన్.సొంతగడ్డపై జరిగిన తొలి టీ20లో దక్షిణాఫ్రికా 61 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. ఈ ఓటమికి ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలని, భారత్‌ను దెబ్బకు దెబ్బ తీయాలని సఫారీ జట్టు పట్టుదలతో ఉంది. అదే సమయంలో ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించి సిరీస్ గెలుపు దిశగా మరో అడుగు ముందుకేయాలని భారత్ జట్టు తహతహలాడుతోంది.

# కోహ్లితో బ్యాటింగ్ చేయాలనుంది.. నవీనుల్ హక్ ఆసక్తికర వ్యాఖ్యలు



భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి, అఫ్గానిస్థాన్ బౌలర్ నవీనుల్ హక్ మధ్య జరిగిన వాగ్వాదం ఐపీఎల్‌లో అత్యంత వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే.ముంబయితో జరిగిన మ్యాచ్‌లో విరాట్ తక్కువ స్కోరుకే ఔటైనప్పుడు నవీనుల్ హక్ 'మ్యాంగో' పోస్టు పెట్టాడు. అది కూడా విరాట్ అభిమానుల్లో ఆగ్రహం తెప్పించింది. అయితే, గత వన్డే ప్రపంచ కప్ సమయంలో వారిద్దరూ కలిసి మాట్లాడుకుంటున్న వీడియోలు వైరల్‌గా మారాయి. తమ మధ్య జరిగిన ఘటనకు అక్కడితో ఫుల్‌స్టాప్ పెట్టినట్లైంది. ఇప్పుడు మరోసారి నవీనుల్ హక్ వార్తల్లో నిలిచాడు. లఖ్‌నవూ రిటైన్ జాబితాలో అతడికి చోటు దక్కలేదు. దీంతో మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకున్నాడు.ఒకవేళ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తీసుకుంటే.. వెళ్తావా? లేదా? అనే ప్రశ్నలు నవీనుల్ హక్‌కు ఎదురయ్యాయి. కోహ్లితో బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేయాలనుందా? అనే ప్రశ్నకూ సమాధానం ఇచ్చాడు. "నేను కోహ్లికి బౌలింగ్ చేశా. ఇక అతడితో కలిసి బ్యాటింగ్ చేయడాన్ని ఎంచుకుంటా" అని వెల్లడించాడు. దీంతో కోహ్లితో తనకెలాంటి సమస్యలు లేవని చెప్పకనే చెప్పాడు. మరి ఆర్సీబీ నవీనుల్ హక్‌ను వేలంలో తీసుకుంటుందో ? లేదో చూడాలి. నవంబర్ 24, 25 తేదీల్లో మెగా వేలం జరగనుంది. అఫ్గానిస్థాన్‌కు చెందిన 29 మంది ప్లేయర్లు మెగా వేలంలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

# టెస్ట్ జట్టుకు కోచ్ మార్పు ప్రచారం నిజం కాకపోవచ్చు..ఆకాశ్ చోప్రా



ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు విఫలమైతే బీసీసీఐ జట్టుకు ఫార్మాట్లను బట్టి కోచ్‌లను నియమిస్తుందనే ప్రచారం జోరందుకొంది.దీనిపై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. అతడు తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ " బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత్ జట్టు విఫలమైతే కోచ్‌గా గౌతం గంభీర్ ను మార్చేస్తారని ప్రచారం జరుగుతోంది. అది పూర్తిగా పుకారే అని నేను అనుకొంటున్నాను. ఫార్మాట్ల ఆధారంగా కోచ్‌లను నియమిస్తారని చెప్పడం తొందరపాటే అవుతుంది. తప్పుడు ఉద్దేశాలతోనే ఇలాంటి ప్రచారాలు చేపడతారు. గంభీర్ హెడ్‌కోచ్‌గా ఇప్పుడే బాధ్యతలు చేపట్టాడు. అలాంటప్పుడు ఆటగాళ్లు బాగా ఆడకపోతే కోచ్ తొలగించడం అనే జరగదు. అది పద్ధతి కాదు.గంభీర్ అడిగినవి మొత్తం బీసీసీఐ సమకూర్చింది. గతంలో అతడే జట్టుకు భారతీయ కోచ్‌లు ఉండాలని చెప్పాడు. కానీ, తాను మాత్రం రేయాన్, మోర్కెల్‌ను అడిగాడు. యాజమాన్యం అంగీకరించింది. శ్రీలంక సిరీస్‌కు సీనియర్లను అడిగాడు.. బీసీసీఐ ఓకే అంది. పిచ్‌ల తయారీలో కూడా స్వేచ్ఛను ఇచ్చింది. ఇంత జరిగాక గంభీర్ కచ్చితంగా ఫలితాలకు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది" అని పేర్కొన్నాడు.ఇటీవల న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను భారత్ ఓడిపోయింది. దీంతో గౌతం గంభీర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. తాజా ఓ హిందీ పత్రిక బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత్ ఓటమి పాలైతే.. గంభీర్‌ను టెస్ట్ జట్టు కోచ్‌గా తొలగిస్తారని పేర్కొంది. ప్రస్తుత నేషనల్ క్రికెట్ అకాడమీ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌కు ఆ బాధ్యతలు అప్పగిస్తారని పేర్కొంది. ప్రస్తుతం అతడు దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న టీ20 జట్టుకు స్టాండ్ ఇన్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు.

# మెగా వేలంలో రిషభ్ పంత్.. తుది నిర్ణయం ఆ ముగ్గురిదే: సీఎస్కే సీఈవో



పంజాబ్, సీఎస్కే, ఆర్సీబీ జట్లు అతడిని తీసుకోవడానికి భారీ మొత్తం వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలుస్తోంది. దిల్లీ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన పంత్‌ను ఆ జట్టు ఇటీవల రిటైన్ చేసుకోలేదు. దీంతో మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఇటీవల టీ20 ప్రపంచ కప్‌లో అద్భుత ఆటతీరు ప్రదర్శించిన అతడు.. టెస్టు సిరీసుల్లోనూ మెరుగ్గా రాణించాడు. ఈ క్రమంలో పంత్‌ను సీఎస్కే తీసుకుంటుందనే వార్తలపై ఆ ఫ్రాంచైజీ సీఈవో కాశీ విశ్వనాథన్ స్పందించారు. మాజీ క్రికెటర్ అంబటి రాయుడుతో జరిగిన సంభాషణలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."రిషభ్ పంత్ అద్భుతమైన ఆటగాడు. అందులో ఎలాంటి సందేహం లేదు. ఈసారి మెగా వేలంలోకి వచ్చాడు. మా ఫ్రాంచైజీ అతడిని తీసుకుంటుందా? లేదా? అనేది ఇప్పుడే చెప్పలేను. ఈ విషయాన్ని కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తోపాటు ధోనీ, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌తో కూడా చర్చించాం. పంత్‌ను తీసుకోవాలంటే వీరే తుది నిర్ణయం తీసుకోవాలి. గత కొన్నేళ్లుగా సీఎస్కే నిలకడైన ఆటతీరు ప్రదర్శించడానికి ప్రధాన కారణం జట్టులోని సభ్యులే. వచ్చే ఏడాది కూడా అత్యుత్తమ టీమ్‌తోనే బరిలోకి దిగుతాం.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918




తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

|| సోమవారం 11 నవంబర్ - 2024 || పేజీలు : 4

# స్ఫూర్తి

## అక్షర సత్యాలు

పండిన మామిడి పడదా మాగి
ఉరిమిన మేఘం పడదా తెగి
వెలిగే వెన్నెల రాదా ఆగి
ఊగే ఊయల ఆగదా తూగి
నాటితే మొక్కయి రాదా వంగి
ఎగిసే కెరటం పడదా రేగి
కొట్టే గంట ఆగదా మోగి
అతిగా తింటే కాడా రోగి
దాచిన నిజం చెప్పడా తాగి
మలిన జలాన్ని శుద్ధి చేయదా రాగి
అల ఏర్రై పారదా పొంగి
ఆశే ఉంటే అవ్వడా భోగి
వెళితే పుణ్యం రాదా సంఘి .



పసునూరి సంతోష్ కుమార్,
ప్రభుత్వ ఉపాధ్యాయుడు
Zphs ఆదిబట్ల.

# కురుమూర్తి స్వామిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో పర్యటిస్తున్నారు. ఆదివారం మహబూబ్ నగర్‌లో పర్యటించారు. చిన్నచింతకుంట మండలం అమ్మాపూ-ర్‌లోని కురుమూర్తి స్వామిని రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. హైదరాబాద్ నుంచి కురుమూర్తి ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, అధికారులు ఘనంగా స్వాగతించారు. ముఖ్యమంత్రికి వేద పండితులు పూ-ర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం పలువురు మంత్రులతో కలసి కురుమూర్తి స్వామని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందించారు. దర్శనం అనంతరం ఆలయ సమీపంలో ఘాట్ రోడ్డు కారిడార్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కురుమూర్తిస్వామి ఆలయంలో సంపూర్ణ వసతులు లేవనే విషయం తన దృష్టికి రావడంతో రూ.110 కోట్లతో పైకి దారిని నిర్మిస్తున్నట్లు రేవంత్ తెలిపారు. పేదల తిరుపతిగా ఆలయాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా అంగరంగ వైభవంగా జాతర జరిపిస్తామన్నారు. అలాగే మన్నెంకొండ జాతరను, స్థానిక ఆలయాల్లోని అన్ని జాతరలను తాము గొప్పగా నిర్వహిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో కానీ పాలమూరు జిల్లా వలసలకు మారుపేరుగా నిలిచిందని సీఎం గుర్తు చేశారు. తట్టపని, మట్టి పని చేసుకుంటూ అనేక ప్రాంతాలకు తిరుగుతూ ఎన్నో ప్రాజెక్టులను పూర్తి చేశారు కానీ ఇక్కడ మన ప్రాజెక్టులు మాత్రం ఇప్పటికీ పూర్తి కాకపోవడానికి విచారించాల్సి అవసరం ఉందన్నారు. 2009లో కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు గెలిపించి పార్లమెంట్‌కు పంపించినా ఆయన ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్నా రాష్ట్రంలోని ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేకపోయిందన్నారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ.. సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలతో పోల్చారని గుర్తు చేశారు. వాటిని అభివృద్ధి చేసుకోవాల్సిన సామాజిక బాధ్యత మనందరిదీ అని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ ఇతర నాయకులు ఉన్నారు.

# ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో సమగ్ర సర్వేను తనిఖీ చేసిన కలెక్టర్





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ నవంబర్ 10 :** రంగారెడ్డి జిల్లాలో హౌస్ లిఫ్టింగ్ సర్వేను అన్ని మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని, అదే ఉత్సాహంతో సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్తున్నామని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 5 వేల 376 ఎన్యూమరేషన్ బ్లాక్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఎన్యూమరేటర్లను నియమించి సర్వే ప్రక్రియను చేపట్టడం జరిగిందని, ఎన్యూమరేటర్ల కొరత ఏర్పడకుండా, ఇంకా కొంత మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి అవసరం ఉన్న చోట ఎనిమిరేటర్లగా పంపటానికి సిబ్బందిని స్పేర్ గా ఉంచామని కలెక్టర్ తెలిపారు. ఆదివారం అయినప్పటికీ సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్ లలో సర్వే ప్రక్రియ జరుగుతున్నదని అన్నారు. కుటుంబ పెద్ద తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డులను అధికారులు వచ్చినప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని, అదే విధంగా గ్రామ పెద్దలు, యువకులు ఈ సర్వేకు సహకరించి తోడ్పాటు అందించాలని కోరారు. సమగ్ర సమాచారం సేకరణ వలన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అందించి వారికి ఏ అవసరం ఉంటుందో తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ సర్వేకు సహకరించాలని ఎలాంటి అపోహలకు తావివ్వకూడదని అన్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వే 15 రోజుల్లో పూర్తవుతుందని, ఆ తదుపరి పది రోజులలో సమగ్ర కుటుంబ సర్వే డేటాను ఎంట్రీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాల సేకరణ చేయాలని కలెక్టర్ ఎన్యుమరేటర్లను ఆదేశించారు ముందుగా రెండు కుటుంబాల్లో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు సలహాలు ఆయన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో సునీత, సర్వే సిబ్బంది,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళనపై డీకే అరుణ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** బీజేపీ మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కు వ్యతిరేకంగా ఏం మాట్లాడలేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ, మూసీ ప్రక్షాళనపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ నదిని శుద్ధి చేయవచ్చని ఆమె చెప్పారు. దీనికి కూడా లక్షల కోట్లు ఖర్చు పెట్టే అవసరం లేదని అన్నారు. ఆమె ప్రశ్నిస్తూ, “ఎందుకు డీపీఆర్ (DPR) లేకుండా ఇళ్ళను ముందే కూలగొడుతున్నారు?” అని నీటిని శుద్ధి చేసి మంచి నీటిగా మార్చాలని తమకు వ్యతిరేకం లేదు అని ఆమె స్పష్టం చేశారు. అయితే, మూసీ ప్రక్షాళన పేరుతో లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే ప్రణాళికను మాత్రమే బీజేపీ వ్యతిరేకిస్తోందని ఆమె చెప్పారు. పేదవారి ఇళ్ళను కూలగొట్టి, వారికి నిరాశ్రయులుగా చేయాలని జరిగిన చర్యను బీజేపీ కట్టుదిట్టంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ప్రక్షాళనకు అవసరమైన రీటైనింగ్ వాల్‌లు వేయడం ద్వారా, మూసీ నిలదీశారు. కాంగ్రెస్ నేతలు, “డీపీఆర్ లేకుండా లక్షన్నర కోట్ల ఖర్చు?” అని అంటున్నారని ఆమె అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నట్లు, మూసీ ప్రక్షాళన పేరుతో కూడా లక్షల కోట్ల రూపాయలను దోచుకోవడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ లక్షల కోట్ల రూపాయల దోపిడీని బీజేపీ గట్టి విధంగా వ్యతిరేకిస్తుందని డీకే అరుణ చెప్పారు.

## చండూరు జడ్పీహెచ్ఎస్ లో మధ్యాహ్న భోజన ఏజెన్సీని నియమించాలి

### సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్



**చండూర్ నవంబర్ 10 (శాసనసభ న్యూస్):** చండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీని వెంటనే నియమించి పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన చండూరులో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరల నుండి చండూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీ లేక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆయన అన్నారు. తక్షణమే త్రీ మెన్ కమిటీ ద్వారా పర్మినెంట్ మధ్యాహ్న భోజన ఏజెన్సీ ని నియమించి పాఠశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యార్థులకు సరిపడ భోజనం అందించే విధంగా చూడాలని తెలిపారు. లేని యెడల పాఠశాల విద్యార్థులతో కలిసి డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఎఐటియుసి జిల్లా శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

### ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటీవెంకన్న



**చండూర్ నవంబర్ 10 (శాసనసభ న్యూస్):** కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఎఐటియుసి నలగొండ జిల్లా శిక్షణ తరగతులు నవంబర్ 11వ తేదీన మిర్యాలగూడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం సమరశీల పోరాటాలను నడుపుతున్నదని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం సమూలంగా మార్చివేస్తూ పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తుల కనుగుణంగా మారుస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థ రద్దు కోసం కనీస వేతనాలు హక్కుల కోసం ఉద్యోగ భద్రత కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్మిక చట్టాలపై, రాజకీయ పరిస్థితులపై అవగాహన పెంపొందించడం కోసం నవంబర్ 11వ తేదీన మిర్యాలగూడలోనీ కరీం ఫంక్షన్లో జిల్లా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## డబ్ల్యూ జే ఐ రాష్ట్రస్థాయి సదస్సు జయప్రదం చేయండి

### జి. విజయ్ కుమార్



**నాంపల్లి,శాసనసభ న్యూస్ నవంబర్ 10 :** వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 12 తేదీన హైదరాబాదులో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర నాయకులు జి. విజయ్ కుమార్ తెలియజేశారు.తెలంగాణ స్థానిక పత్రికలు, యాజమాన్యాలు, అక్రిడేషన్ కార్డులో వివక్ష, ప్లాటు, ఇల్లు, డిమాండ్ల సాధన అంశాలపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని 12వ తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నాగోల్ లో ని శుభం కన్వెన్షన్ హాల్ లో ఈ సదస్సు జరుగుతుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ జారికి మార్గదర్శకాలు రూపొందిస్తున్న తరుణంలో ఈ సదస్సు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. తెలంగాణ స్థానిక పత్రికల వాణి సదస్సు వేదికగా కానున్నదని, రాష్ట్రంలో పాత్రికేయుల ఆదరణ చురగొంటున్న డబ్ల్యూ జే ఐ తలపెట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్క జర్నలిస్టు మిత్రులు తమ వంతు పాత్ర పోషించాలని ఆయన కోరారు.

# కంబాలపల్లి యాదయ్య మృతి బాధాకరం

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**- కంబాలపల్లి యాదయ్య బౌతిక కాయానికి ఘన నివాళి**

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 10 :** కంబాలపల్లి యాదయ్య మృతి బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ కంబాలపల్లి భరత్ కుమార్ తండ్రి కంబాలపల్లి యాదయ్య తీవ్ర అస్వస్థకు గురై కన్నుమూశారని,స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై ఆదివారం నాడు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యాదయ్య మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. యాదయ్య మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాచీన కళల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఉంటూ ఎన్నో రకాల సేవలను అందించారని గుర్తు చేశారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఒదార్చి, ధైర్యం నింపారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, రైతు బంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి. రాజ్ కుమార్,



బీఆర్ఎస్ నాయకులు ఆకుల యాదగిరి, అల్వాల వెంకట్ రెడ్డి, మొద్దు అంజిరెడ్డి, చీరాల రమేష్, కర్నాటి రమేష్ గౌడ్, బహదూర్, పొట్టి శ్రీకాంత్, కాలే గణేష్, క్యామ శంకర్, కొండ్రు ప్రవీణ్, మహేష్, మహేందర్, తదితరులున్నారు.

# శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వర దేవాలయ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

**- 350 సంవత్సరాల చరిత్ర కలిగిన చింతపల్లి శివాలయం.**

**- కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఆలయ పునర్నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి.**





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 10 :** శివాలయ పునర్నిర్మాణానికి చింతపల్లి గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలని శివాలయం కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య అన్నారు.మండలం కేంద్రంలో ఆదివారం జరిగిన శివాలయ పునర్నిర్మాణ సమావేశానికి ఆలయ పూజారులు ఆదిత్యుని సత్యనారాయణ శర్మ, ఆదిత్యుని మహేందర్ శర్మ, ఆదిత్యుని భాస్కర శర్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు పెద్దలు, గ్రామస్తులు మాట్లాడుతూ మాట్లాడుతూ350 ఏళ్ల చరిత్ర కలిగిన శివాలయం ఆ రోజుల్లో ఆలంపల్లి వైశ్య కుటుంబానికి సంబంధించిన వారు శాస్త్రక్తంగా నిర్మించారని గ్రామ వయో వృద్ధుల ద్వారా తెలుస్తోంది. భక్తులకు కోరిన కోరికలు కొంగు బంగారమై వెలసిల్లుతున్న శివాలయం దినదినాభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే నెపంతో ఆలయ ప్రహరీ గోడ, ప్రాకారాలు,ఆలయ గాలిగోపురానికి నగిషీలు, ఆలయ ప్రాంగణంలో వాస్తు దోషం లేకుండా అవసరమైన మార్పులు చేర్పులు చేయాలని నిశ్చయించారు. నూతనంగా నిర్మిస్తున్న కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంతో ఆలయ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు.ఆలయ పునర్నిర్మాణం కోసం అనేక దఫాలుగా అందరితో చర్చించి ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి కులాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతిపాదనలు సిద్ధం చేయించి, అవసరమయ్యే వరకు నిధుల సేకరణ (విరాళాలు)చేసి మౌలిక వసతులు కల్పించి శివాలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్ది ముందు ముందు జరగబోయే కార్యక్రమాలకు అనుగుణంగా నిర్మాణాన్ని చేపట్టాలని సమావేశంలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సమావేశంలో పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం పాలకవర్గం తో పాటు గ్రామ పెద్దలు, హైందవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలిమినేటి అలివేలమ్మ మృతి బాధాకరం

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 10 :** చింతపల్లి మాజీ ఎంపీటీసీ ఎలిమినేటి అలివేలు నరసింహ్మా మాతృమూర్తి అలివేలమ్మ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున పరమ పదించినారు. పలువురు నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు అలివేలమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.



# ముచ్చర్ల గేటు వద్ద.. కారు బోల్తా

- శ్రీశైలం చూడడానికి వెళుతుండగా ప్రమాదం
- ఇద్దరు మృతి, మరో ఐదుగురికి స్వల్ప గాయాలు
- ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 10) :** శ్రీశైలం హైవే రోడ్డులో ముచ్చర్ల గేటు వద్ద తెల్లవారుజామున సుమారు 3 గంటలకు కారు బోల్తా పడింది. ఈ సంఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కృష్ణంరాజు వివరాల ప్రకారం.. పహాడీ షరీఫ్ చెందిన ఇంతియాజ్ ఖాన్ (18), నయా బ్ ( 18) ఇద్దరు కలిసి తన స్నేహితులతో మెహిదీపట్నంలో ట్రావెల్స్ లో మహేంద్ర XUV 500 నెంబర్ టీఎస్ 09 E H -0362 కారును అద్దెకు తీసుకున్నట్లు తెలిపారు. శ్రీశైలం డ్యాం చూడడానికి వెళుతుండగా మార్గమధ్య లో ముచ్చర్ల గేటు దగ్గరలో అబ్దుల్ సమీర్ అనే వ్యక్తి కారు నడుపుతుండగా అదుపుతప్పి బోల్తా పడింది. తలకు రక్త గాయాలతో ఉన్న ఇంతియాజ్ ఖాన్, జూబేర్ ఖాన్ ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించారు. మరో 5 మందికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆసుపత్రిలో వారు చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తేజం రెడ్డి పాల్గొన్నారు.


సిఐ కృష్ణంరాజు


మృతి చెందిన యువకులు

# నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా

**స్థలం: జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్, నంది వనపర్తి**
**ఇంటర్వ్యూ తేదీ 12, ఉదయం 9 ,మధ్యాహ్నం 1 గం. వరకు**
**మాజీ ఎంపీ రాచర్ల వెంకటేశ్వర్లు**



**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 10) :** మండల పరిధిలో నంది వనపర్తి గ్రామంలో యువతీ యువకులకు మెగా జాబ్ మేళా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి సహకారంతో ఈనెల 12వ తేదీన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతీ యువకులు 18 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని సూచించారు. హెూదా, టెక్నికల్ అసోసియేట్, పని ప్రదేశం, తుక్కుగూడ, కొంగర కాలన్, విద్యా అర్హత..10,ఇంటర్,ఐటిఐ, గ్రాడ్యుయేషన్ జీతం 15 వేల వరకు ఉంటుందని తెలియజేశారు.ఉచిత పికప్,డ్రాప్, రెండుసార్లు ఉచిత ఆహారం ఉంటుందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి అని కోరారు. అవసరమైన పత్రాలు.. ఆదర్, పాన్ కార్డ్, బ్యాంక్ వివరాలు, 10 మేమో, రెజ్యూమ్, జిరాక్స్ తో రావాలని కోరారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జోగు పృథ్వీరాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

## బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.యాదగిరి

## పృథ్వీరాజ్ కు బీటీఎఫ్ రాష్ట్ర కమిటీ అభినందదలు

**మంచాల, శాసన సభ న్యూస్ ( నవంబర్ 10) :** జోగు పృథ్వీరాజ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.యాదగిరి అన్నారు. మంచాల మండల పరిధిలోని బండలేమూర్ గ్రామానికి చెందిన జోగు పృథ్వీరాజ్ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన పోటీ పరీక్ష ఫలితాలలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ప్రభుత్వం నిర్వహించిన నవోదయ ఉపాధ్యాయుడిగా, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా, డీఎస్సీలో తెలుగు పండిట్ సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఎన్నికయ్యారు. ఆదివారం బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.యాదగిరి ఆధ్వర్యంలో జోగు పృథ్వీరాజ్ కు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.యాదగిరి మాట్లాడుతూ...నేటి రోజుల్లో ఎంత కష్టపడినా ఒక్క ఉద్యోగం కూడా సాధించలేని రోజుల్లో పృథ్వీరాజ్ నాలుగు ఉద్యోగాలు సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరూ పృథ్వీరాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా చదివి, కష్టపడి పైకి రావాలని ఆకాంక్షించారు.



# చేతివృత్తిదారుల కుటుంబాలకు ఉచిత కరెంటు ఇవ్వాలి

## - చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం

**చండూర్ నవంబర్ 10 (శాసనసభ న్యూస్):** చేతివృత్తిదారుల కుటుంబాలకు ప్రభుత్వం ఉచిత కరెంటు ఇవ్వాలి అని చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, గంజి మురళీధర్ అన్నారు. ఆదివారం మునుగోడు మండల కేంద్రంలోని అమ-రవీరుల భవనంలో చేతి వృత్తిదారుల మునుగోడు నియోజకవర్గ స్థాయి కర్నాటి వెంకటేశం అధ్యక్షతన సదస్సుజరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేతివృత్తులను గత పాలక ప్రభుత్వాలు, ఇప్పుడున్న పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఆదుకుంటావని చెప్పి ఇంతవరకు ఆదుకోవడం లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. చేతి వృత్తిదారుల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో వాటా పెంచాలని అన్నారు. వృత్తుల కోసం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించివారిని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పూర్వకాలం నుండి కులవృత్తులపై ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తున్నారని, వారికోసం ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించి వృత్తుల భారీగా నిధులు కేటాయించి వృత్తుల ఫెడరేషన్ ఏర్పాటు చేసి, విధి విధానాలు రూపొందించి వృత్తి రక్షణ, వృత్తి సంక్షేమ కోసం ప్రభుత్వాలు పాటుపడాలని ఆయన అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు జరపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చేతి వృత్తులు చేసుకునే వారికి ముడి సరుకులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని ఆయన అన్నారు. చేతివృత్తులపై ఆసక్తి ఉన్నవారు ఒకే చోట దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని, దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలంటే ఖర్చుతో కూడుకున్నది అని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వృత్తిసంఘాల నాయకులు జెర్రిపోతుల ధనంజయ, సాగర్ల మల్లేష్,వరికుప్పల ముత్యాలు, చిట్టిమల్ల లింగయ్య,యాసరాణి శ్రీను, దొండ వెంకన్న,కొంక రాజయ్య, బురకల అంజయ్య, రామలింగ చారి, నారపాక నరేందర్, పెద్దగాని నర్సింహ, పసుపుల రాములు, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం ఏరియా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

## - సిపిఎం చెన్నారావుపేట మండల కార్యదర్శి నమిండ్ల స్వామి

**నర్సంపేట, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 10 :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో నవంబర్ 17న జరుగు చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండలాల ఏరియా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం మండల కార్యదర్శి నమిండ్ల స్వామి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగే ఏరియా మహాసభ కు సంబంధించిన కరపత్రాలను పార్టీ నాయకులతో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రానున్న రోజులలో ప్రజా ఉద్యమాలు చేయడం కోసం పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపడం కోసం ఈ మహాసభ జరుపుతున్నామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారుడిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో మరిన్ని ఆందోళన, పోరాటం చేస్తామని, ప్రజా పోరాటాలతోనే ప్రభుత్వాలకు బుద్ధి చెబుతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బిల్ల భూపాల్ రెడ్డి,మొగులూరు శారద,పరికి మధుకర్, ఏనుగుతల నరేష్,జన్ను రమేష్, చీనూరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.



# ' ఎమ్మెల్యే మల్ రెడ్డిని కలిసిన పంది పెంటయ్య '

**యాచారం, శాసనసభ న్యూస్ (నవంబర్ 10 ) :** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పంది పెంటయ్య తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా నియమించడంతో ఎమ్మెల్యేను కలవడం జరిగిందన్నారు. దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను దళితులకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గా నియమించినందుకు బాధ్యతగా పని చేస్తానని తెలిపారు. తన పదవి నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తదితరులున్నారు.



## బిజెపి సీనియర్ నాయకులు మిర్యాల రాములుకి ఘనంగా నివాళులు అర్పించారు



**చండూర్ నవంబర్ 10 (శాసనసభ న్యూస్):** బిజెపి సీనియర్ నాయకులు మిర్యాల రాములు శనివారం రోజున రాత్రి చనిపోయారు వారి ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారు భారతీయ జనతా పార్టీ మండలంలో చేసిన సేవలను పలువురు కొని ఆడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, పోలే వెంకటేశ్వర్లు, బొంత లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



**చండూర్ నవంబర్ 10 (శాసనసభ న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలో బొడ్డు నాగరాజ్ గౌడ్ గురు స్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం అయ్యప్ప స్వాములు ఏర్పుల నాగేష్, నీరుడు రవివర్మ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బిక్షా కార్యక్రమంలో గురుస్వాములు పోలే.వెంకటేశ్వర్లు, పి.లక్ష్మీకాంత్ స్వాములు, మాధగోని నరేందర్ గౌడ్, బొడ్డు మని, జీడిమెట్ల సునీల్ సులేమాన్, మేడి మణిదీప్,మేడి అశోక్, మేకల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 10 :** మంచాల మండలం కేంద్రంలో ని దండెటి కార్ పంక్షన్ హాల్ లో జరిగిన ఆరుట్ల గ్రామ యువజన కాంగ్రెస్ నాయకుడు గొరిగే శ్రీకాంత్ (కురుమ) వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు శ్రీకాంత్ -శ్రీనిధి లను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్, చింధం జంగయ్య, గోరిగే.శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

# రైతులను వంచిస్తున్న కాంగ్రెస్ సర్కార్

- వడ్లు కొనుగోళ్లు వెంటనే ప్రారంభించకుంటే యుద్ధమే
- శేరిగూడ , మల్ శెట్టిగూడ కల్లాలలో రైతులను కలిసిన ఆర్ ఎస్ నేతలు.

### జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 10 :** సోమవారం నుండి కొనుగోళ్లు ప్రారంభిస్తామని జిల్లా పౌరసరఫరాల అధికారుల హామీ.అన్నదాతలకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా రైతులను వంచించిందని జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు , ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి , బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి శేరిగూడ , మల్ శెట్టిగూడ గ్రామాలలో పర్యటించి వ్యవసాయ కళ్లాలవద్ద రైతులతో మాట్లాడారు. కోతలు మొదలై ఇరవై రోజులు దాటినా కల్లాలవద్దే పడిగాపులు కాస్తున్న రైతులతో వారి ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇరవై రోజులుగా వడ్ల కుప్పల వద్ద ఎండకు ఎండి , వానకు తడుస్తూ రైతులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను బి ఆర్ ఎస్ బృందానికి వివరించారు. ఐదు రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలు తెరిచినా , ఎప్పటినుండి కొంటారో చెప్పేవారు కూడా అక్కడ దిక్కులేరని వారు వాపోయారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంచిరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనికి ప్రణాళిక , ముందుచూపు ఉండేదని కాంగ్రెస్ కు ఆపని చేతకావడం లేదని చెప్పారు. సీజన్ కు ముందే ఎరువులు , విత్తనాలు సిద్ధం చేసుకోవడం , కోతలకు ముందే కొనుగోలు ప్రణాళికలు తయారు చేసుకోవడం తెలియక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పాలకులకు సంపాదన , దందాలమీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని ఆయన మండిపడ్డారు. రుణమాఫీ పేరిట 22 లక్షల మంది రైతులకు 17 వేల కోట్లు మాఫీచేసి , 64 లక్షల మంది రైతులకు పదహారున్నర వేల కోట్లు రైతుబంధు డబ్బులు నిస్సిగ్గుగా ఎగ్గొట్టారని దుయ్యబట్టారు. కౌలు రైతులకు ఎకరాకు 15 వేలు , రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తామన్న మాటలు రేవంత్ సర్కార్ మరిచిపోయిందన్నారు. అన్ని పంటలకు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు మాట మార్చారని దెప్పిపొడిచారు. జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ గోపీకృష్ణకు ఫోన్ చేసి రైతుల కష్టాలను ఆయన వివరించారు. ఇన్ని రోజులైనా ఒక్క గింజ కూడా కొనకపోవడమేమిటని ఆయన ప్రశ్నించారు. సోమవారం నుండి పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని మేనేజర్ హామీ ఇచ్చారు. లేనట్లయితే రైతులతో బి ఆర్ ఎస్ చేపట్టే ఉద్యమానికి ప్రభుత్వమే భాధ్యత వహించవలసి ఉంటుందని మంచిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి , మున్సిపల్ బిఆర్ ఎస్ అధ్యక్షుడు అల్వాల వెంకట్ రెడ్డి , మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ ఆకుల యాదగిరి , రైతుబంధు అధ్యక్షుడు మొద్దు అంజిరెడ్డి , సొసైటీ మాజీ వైస్ చైర్మెన్ క్యామ శంకర్ , మున్సిపల్ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి పొట్టి శ్రీకాంత్ , మాజీ సర్పంచులు మల్లేష్ యాదవ్ , కాలె గణేష్ , మున్సిపల్ కౌన్సిలర్ సంధ్య దయాకర్ , రైతు నాయకులు వీరారెడ్డి , మహేందర్ , సురేందర్ , శ్రీశైలం , మైసయ్య , సుదర్శన్ రెడ్డి , నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రూపు-3 హాల్ టికెట్లు విడుదల

**చండూర్ నవంబర్ 10 (శాసనసభ న్యూస్) :** నవంబర్ 17,18 తేదీల్లో గ్రూపు -3 పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు టి.జి.పి.ఎస్.సి. విడుదల చేసింది. 17న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్ -2, 18న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ -3 పరీక్ష ఉంటుంది. అర గంట ముందే ఎగ్జామ్ సెంటర్లకు చేరుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. 1,388 పోస్టులకు 5.36 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వెబ్ సైట్ : డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టి.ఎస్.పి.ఎస్.సి. గవర్నమెంట్.ఇన్/

## డిగ్రీ బాలిక మెడలో తాళి కట్టిన యువకుడు.. పోక్సో కేసు కింద అరెస్టు

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** డిగ్రీ చదువుతున్న బాలికను పెళ్లి చేసుకున్న యువకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలోని అల్లగడపకు చెందిన 26 ఏళ్ల ఓ యువకుడు హైదరాబాద్లో ఫోటోగ్రాఫర్గా పనిచేస్తున్నాడు.అదే గ్రామానికి చెందిన ఓ బాలిక కొన్ని నెలల కిందట కోఠి ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరి హాస్టల్లో ఉంటోంది. ఆ యువకుడు తరచూ కోఠి ఉమెన్స్ కాలేజీ వద్దకు వచ్చి ఆ బాలికను కలిసేవాడు. ఈ క్రమంలో నవంబర్ 2న ఆ బాలికను తీసుకొని వెళ్లిపోయాడు.విద్యార్థిని హాస్టల్కు తిరిగిరాకపోవడంతో సిబ్బంది తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. దీంతో వారు సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్లో తమ కుమార్తె మిస్సయ్యిందని ఫిర్యాదు చేశారు.

## జాగృతి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**చెన్నారావుపేట, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 10 :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం 2003-04వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పాఠశాల పూర్వ విద్యార్థులు సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, హరి ప్రసాద్, సత్య కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, బిక్షపతి, సాంబయ్య, సంతోష్, నరసయ్య, సాంబయ్య, శౌరి అసంతీన, సంగీత, విజయ, మంజుల, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.